Yuvatharam Telugu Daily
RNI APTEL/2023/88231

# యువతరం

ఎడిటర్ : ఆర్. చంద్రశేఖర్ రావు
The Voice of youth
Postal Regd.No. KNL/3-77(D)/2025-2027
తెలుగు దినపత్రిక

ప్రచురణ : కర్నూలు, అనంతపురం | సంపుటి : 03 | సంచిక : 286, | పేజీలు : 08, | వెల రూ. 4 రూ/ | గురువారం 14- 05 - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, circulated by Adilabad,Bhadradri Kothagudem,Hanumakonda. Jagtial,,Jangoan,Jayashankar Bhupalapally,Jogulamba Gadwal, Kamareddy,Karimnagar,Khammam, Kumuram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak ,Medchal Malkajgiri, Mulugu, Nagarkurnool,Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad,




ఒకే పోక్సో చట్టం..
రెండు న్యాయాలు..

విలేఖరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాలలో నూతనంగా ప్రారంభించిన యువతరం తెలుగు దినపత్రిక లో పనిచేయడానికి జిల్లా ప్రతినిధులు, నియోజకవర్గ ప్రతినిధులు, మండల స్థాయి విలేఖరులు కావలెను.
సంప్రదించవలసిన నెంబర్
9989924749
7013007309

## అమెరికా 51వ రాష్ట్రంగా వెనిజులా.. మ్యాప్ విడుదల చేసిన ట్రంప్

- ఈ ఏడాది జనవరిలో వెనజువెలా పై సైనిక చర్య చేపట్టిన అమెరికా ఆదేశం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బందీలుగా పట్టుకున్నారు.




ఈ ఏడాది జనవరిలో వెనజువెలా పై సైనిక చర్య చేపట్టిన అమెరికా ఆదేశం అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను బందీలుగా పట్టుకున్నారు.న్యూయార్క్ కోర్టులో దోషులుగా ప్రవేశపెట్టారు. ప్రస్తుతం వెనజువెలలో మిగతా 2లో

## నైజీరియాలో వైమానిక దాడి: 100 మంది పౌరుల మృతి?

- నైజీరియాలోని ఉత్తర ప్రాంతంలో ఉగ్రవాదులే లక్ష్యంగా సైన్యం జరిపిన వైమానిక దాడి పెను విషాదాన్ని మిగిల్చింది.
- జాంఫారా రాష్ట్రంలోని తుమ్ఫా గ్రామంలోఒక మార్కెట్‌పై జరిగిన ఈ దాడిలో సుమారు 100 మంది పౌరులు ప్రాణాలు కోల్పోయారని అంతర్జాతీయ మానవ హక్కుల సంస్థ 'అమ్నెస్టీ ఇంటర్నేషనల్' వెల్లడించింది.



అబూజా: నైజీరియాలోని ఉత్తర ప్రాంతంలో ఉగ్రవాదులే లక్ష్యంగా సైన్యం జరిపిన వైమానిక దాడి పెను విషాదాన్ని మిగిల్చింది. మిగతా 2లో

## పర్యాటక, ఆధ్యాత్మిక హబ్‌గా రాయలసీమ : మంత్రి కందుల దుర్గేష్

ఆతిథ్య రంగానికి పారిశ్రామిక హోదాకు కృషి
విశాఖ, తిరుపతిలు ఐకానిక్ హబ్‌లు
రాయలసీమ ప్రాంతాన్ని రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఇప్పటికే అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన స్పష్టం చేశారు.



రాయలసీమ ప్రాంతాన్ని రాబోయే రోజుల్లో ఆధ్యాత్మిక, పర్యాటక హబ్‌గా తీర్చిదిద్దనున్నట్లు రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రుల నాయకత్వంలో ఈ ప్రాంత అభివృద్ధికి ఇప్పటికే అనేక కీలక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామని ఆయన స్పష్టం చేశారు. బుధవారం వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వెలుపల ఆయన మీడియాతో మాట్లాడారు. మిగతా 2లో

## దుబారా ఖర్చులు వద్దు..

# పొదుపు ముద్దు

### బంగారం కొనడం తగ్గించుకోవాలి..

### 'కిమ్స్' సభలో సీఎం చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు

- ★ త్వరలో 'వర్క్ ఫ్రమ్ హోమ్'పై ప్రకటన
- ★ హైదరాబాద్ కంటే మెరుగ్గా అమరావతి
- ★ లక్ష ఉద్యోగాలే లక్ష్యం..
- ★ అమరావతిలో భారీ మెడికల్ ప్రాజెక్టు.. బొల్లినేని కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ★ అమరావతి నిడమర్రులో బొల్లినేని మెడికల్ కాలేజీకి సీఎం చంద్రబాబు శంకుస్థాపన
- ★ లక్ష మందికి నైపుణ్య శిక్షణ అందించి గ్లోబల్ మెడికల్ హబ్‌గా మార్చడమే లక్ష్యం
- ★ గడువులోగా ప్రాజెక్టులు పూర్తి చేయాలని పారిశ్రామికవేత్తలకు స్పష్టమైన ఆదేశాలు
- ★ అమరావతితో పాటు విశాఖ, రాయలసీమ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు వెల్లడి
- ★ డిసెంబరు నాటికి దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు చేస్తామని ప్రకటన
- ★ రాష్ట్ర ప్రజలు బంగారం కొనుగోలును తగ్గించుకోవాలని, ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న సూచనలను అందరూ పాటించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.




రాష్ట్ర ప్రజలు బంగారం కొనుగోలును తగ్గించుకోవాలని, ఈ విషయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇస్తున్న సూచనలను అందరూ పాటించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపునిచ్చారు.బుధవారం అమరావతిలోని నిడమర్రులో కిమ్స్ ఆస్పత్రి, బైసర్ స్కిల్ యూనివర్సిటీలకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం పలు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. దేశవ్యాప్తంగా ఉత్పత్తి అయ్యే బంగారంలో సుమారు 50 శాతం వాటా ఒక్క కర్నూలు జిల్లా నుంచే వచ్చేలా ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి వెల్లడించారు. అలాగే, విలాసాల కంటే పొదుపుపై దృష్టి సారించాలని కోరారు. 'ప్రస్తుతం కాన్వాయ్ అనేది ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. భద్రత అనేది అర్థవంతంగా ఉండాలి తప్ప, ఆడంబరంగా ఉండకూడదు' అని ఆయన వ్యాఖ్యానించారు. 'వర్క్ ఫ్రమ్ హోమ్ గురించి నేను ఎప్పుడో చెప్పాను, ఇప్పుడు మళ్లీ అదే ట్రెండ్ వస్తోంది. దీనిపై రేపో ఎల్లుండో ప్రభుత్వం తరఫున ఒక కీలక ప్రకటన చేయబోతున్నాం' మిగతా 2లో

## అమరావతి అద్దాలకే రూ.2,700 కోట్లు ఖర్చు చేస్తారా?




- ఆ లెక్కలు బయటపెట్టాలి: సాకే శైలజానాథ్
- చంద్రబాబు దుబారా ఖర్చులతో రాష్ట్రం అతలాకుతలమవుతుందని.. దీనిపై చర్చించాలంటే ప్రత్యేక అసెంబ్లీ సమావేశాలు పెట్టాలని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ డిమాండ్ చేశారు.
- అమరావతిలో సాధారణ ప్రజలు నివసించే పరిస్థితి లేదన్నారు.
- "పార్లమెంటు భవనం, తెలంగాణ సెక్రటేరియట్‌కు కూడా కాని ఖర్చు అమరావతిలో చేస్తున్నారు.

చంద్రబాబు దుబారా ఖర్చులతో రాష్ట్రం అతలాకుతలమవుతుందని.. మిగతా 2లో

## నా కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదు: రఘురామ

### శరవేగంగా పోలవరం పనులు..

- వైసీపీ హయాంలో తనపై నమోదైన కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు.
- ఈ కేసుపై తాను పట్టువదలని విక్రమార్కుడిలా న్యాయం కోసం ప్రయత్నిస్తున్నానని వ్యాఖ్యానించారు.
- తన పుట్టినరోజు అని.. తన కేసు రేపటికి ఐదేళ్లు అవుతుందని తెలిపారు.



వైసీపీ హయాంలో తనపై నమోదైన కస్టోడియల్ టార్చర్ కేసును వదిలే ప్రసక్తే లేదని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, తెలుగుదేశం పార్టీ ఉండి ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజు స్పష్టం చేశారు. మిగతా 2లో

## ఆక్వా ఫీడ్ సిండికేట్ - కూటమి ప్రభుత్వం మధ్య 'ముడుపుల' ఒప్పందం

### ఆక్వా రైతుపై ఫీడ్ ధరల పిడుగు.

- ప్రభుత్వం, ఫీడ్ కంపెనీల ముడుపుల ఒప్పందం.
- రొయ్యల ధర పతనం.. ఫీడ్ ధర భారం.
- అప్సడా చట్టాన్ని కాలరాసిన కూటమి ప్రభుత్వం.
- ఆక్వా రైతుల కష్టం.. టీడీపీ దోపిడీ.
- మండిపడ్డ మాజీ మంత్రి కాకాణి గోవర్ధన రెడ్డి



నెల్లూరు:రాష్ట్రంలో ఆక్వా రైతులను నిలువునా దోచుకునేందుకు కూటమి ప్రభుత్వం ఫీడ్ కంపెనీలతో చేతులు కలిపిందని వైయస్సార్‌సీపి నెల్లూరు జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ధ్వజమెత్తారు. మిగతా 2లో

## గుంటూరు జీజీహెచ్ లో అత్యాధునిక పెట్ స్కాన్' సిద్ధం



- అమెరికా నుంచి తెప్పించిన దీని వ్యయం రూ. 18 కోట్లు
- క్యాన్సర్ గుట్టును పసిగట్టే ఈ స్కాన్ ప్రభుత్వాసుపత్రుల్లో ఏర్పాటుకావడం ఇదే తొలిసారి
- పేదల ఆరోగ్య సంరక్షణ కోసం కూటమి ప్రభుత్వం కృషి

ప్రైవేట్ కార్పొరేట్ అసుపత్రులకు మాత్రమే పరిమితమైన అత్యాధునిక పెట్ స్కాన్ మిగతా 2లో

## రాసి పెట్టుకోండి.. ధూళిపాళ్ల ఓడిపోవడం ఖాయం




- చలో మామిళ్లపల్లి కార్యక్రమంలో ధూళిపాళ్లపై అంబటి ఫైర్
- రైతుల ఇళ్లు, గోడౌన్లపై దాడి చేయించడం ఏమిటని ప్రశ్న
- లోకేశ్, పెమ్మసాని ఏం చెబితే ఐజీ అది చేస్తున్నారని విమర్శ

ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో గుంటూరు జిల్లా పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని మామిళ్లపల్లి ఘటన ఇప్పుడు పెను దుమారం రేపుతోంది. మొక్కజొన్న రైతులపై దాడులు జరిగాయని, మిగతా 2లో

## ప్రపంచ స్థాయి బ్రాండ్లు ఏపీ నుంచే తయారవుతున్నాయి

### ఇప్పుడు ఆ బ్రాండ్లన్నీ ఏపీ నుంచే: మంత్రి నారా లోకేష్

### తలైవా సింప్లిసిటీకి హ్యాట్సాఫ్.

- 'మేడ్ ఇన్ ఏపీ'పై మంత్రి నారా లోకేష్ ఆసక్తికర ట్వీట్
- రాష్ట్రంలో తయారీ రంగంపై ఓ ప్రత్యేక వీడియో విడుదల
- ప్రపంచ స్థాయి మౌలిక వసతులే ఇందుకు కారణమన్న లోకేష్
- మే 15న పుట్టపర్తి నుంచి ఏం టేకాఫ్ అవుతుందో ఊహించగలరా?: నారా లోకేష్ టీజర్ ట్వీట్
- పుట్టపర్తిలో రూ.లక్ష కోట్లతో యుద్ధ విమానాల తయారీ పరిశ్రమ
- మే 15న శంకుస్థాపన చేయనున్న సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఈ ప్రాజెక్టుతో 20 వేల మందికి ఉపాధి అవకాశాలు
- పుట్టపర్తి నుంచి ఏం టేకాఫ్ అవుతుందో ఊహించగలరా అంటూ లోకేష్ ట్వీట్
- ఆధునిక యుద్ధ విమానం ఏఐ వీడియోను పంచుకున్న నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్‌లో తయారీ రంగం దూసుకెళుతోందని, 'మేడ్ ఇన్ ఆంధ్రప్రదేశ్' అనేది ఇప్పుడు నాణ్యతకు, నమ్మకానికి చిహ్నంగా మారుతోందని రాష్ట్ర ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలోని తయారీ రంగం పురోగతిని వివరిస్తూ ఆయన బుధవారం సోషల్ మీడియాలో ఓ ఆసక్తికర పోస్ట్ చేశారు. దీనికి సంబంధించిన ఓ ప్రత్యేక వీడియోను కూడా పంచుకున్నారు."మొబైల్ ఫోన్లు, స్క్రీన్ల నుంచి మొదలుకొని ఏసీలు, బైక్‌లు, కార్ల వరకు.. భారతీయులు విశ్వసించే ఎన్నో బ్రాండ్లు ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లో తయారవుతున్నాయి" అని లోకేష్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. మిగతా 2లో

## రైతులు ఈ రకం వరి సాగు చేయొద్దు



- రాష్ట్రంలో ఎక్కడా డీజిల్, పెట్రోల్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.
- అక్రమంగా గ్యాస్ సిలిండర్లను తరలిస్తున్న ఆరు గ్యాస్ ఏజెన్సీలను ఇప్పటికే సీజ్ చేశామని తెలిపారు.

రాష్ట్రంలో ఎక్కడా డీజిల్, పెట్రోల్ కొరత లేదని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ..అక్రమంగా గ్యాస్ సిలిండర్లను తరలిస్తున్న ఆరు గ్యాస్ ఏజెన్సీలను మిగతా 2లో

## పదవ తరగతి ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించిన పోలీసు అధికారుల పిల్లలను అభినందించిన..

బెటాలియన్ కమాండెంట్ ప్రభుకుమార్...





బుక్కరాయసముద్రం మే 13 యువతరం న్యూస్ :- 14వ బెటాలియన్ నందు పనిచేస్తున్న పోలీస్ ఆఫీసర్స్ ఽ సిబ్బంది వారి పిల్లలు పదవ తరగతి లో 500 పై ఎక్కువ మార్కులు సాధించిన(హైయెస్ట్ మర్క్స్ 585, పిసి 1052 పి విశ్వనాథ్ కూతురు జ్ఞానిక,) 18 మంది విద్యార్థులు కు బెటాలియన్ కమాండెంట్ ప్రభు కుమార్ చేతులు మీదుగా మెమొంటో, ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ ద్వారా గిఫ్ట్ లు ఇస్తూ పై చదువులు లో బాగా చదివి ముందుకు వెళ్ళాలి అని ప్రోత్సహిస్తూ తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు ఈ కార్యక్రమంలో అడిషనల్ కమాండెంట్ కేశవరెడ్డి , డి.ఎస్.పి వెంకట శివారెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ మహబూబ్ బాషా, ఏవో మొయినుద్దీన్, ఆర్ ఐ లు, నాగేంద్ర, రాము, రామారావు, బి డబ్ల్యు ఆఫీసర్ శ్రీధర్, పోలీస్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పెద్దయ్య, మరియు ఆఫీసర్స్ సిబ్బంది , విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది,

## కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిస్పోస్ చేయడం పై ప్రత్యేక దృష్టి సారించండి

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.



కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ : కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి మున్సిపాల్టీ లో, నగర పంచాయతీ లో, గ్రామ పంచాయతీ లో సాలిడ్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్మెంట్ డిస్పోస్ చేయడం పై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి మున్సిపల్ కమిషనర్ లను, డిపిఓ ను ఆదేశించారు. బుధవారం కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ మంత్రిత్వ శాఖ సెక్రటరీ గారు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ అంశం పై అన్ని రాష్ట్రాల కలెక్టర్ లతో, మున్సిపల్ కమిషనర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి మున్సిపాల్టీ లో, నగర పంచాయతీ లో, గ్రామ పంచాయతీ లో ఉత్పత్తి అయ్యే చెత్తను ఎప్పటికప్పుడు సేకరించి, శాస్త్రీయ పద్ధతిలో డిస్పోజ్ చేయాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా, ద్రవ వ్యర్థాల నిర్వహణ కోసం అవసరమైన ఇంకుడు గుంతలు, డ్రైనేజీ వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి అధికారులు పారిశుధ్య పనులను నిరంతరం పర్యవేక్షించాలని, కేంద్ర ప్రభుత్వ నిబంధనల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు. పరిశుభ్రమైన జిల్లానే లక్ష్యంగా మున్సిపల్ కమిషనర్ లు, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ లో కర్నూలు మున్సిపల్ కమిషనర్ ఓబులేసు, జిల్లా పరిషత్ సీఈఓ రమణ రెడ్డి, డిపిఓ భాస్కర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఈఈ పి.వెంకట కిషోర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం సిగ్గు చేటు

ప్రజా పరిరక్షణ సమితి.



కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ : నీట్ రద్దు చేయడం, నీట్ పేపర్ లికేజీ కావటం కేంద్ర ప్రభుత్వం విఫలం అని, ప్రజా పరిరక్షణ సమితి అధ్యక్షులు కె బలరాం అన్నారు. పేపర్ లికేజ్ కారణం కేంద్ర ప్రభుత్వం వైపల్యము. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం చాలా సిగ్గుచేటు అని అన్నారు. దేశ వ్యాప్తంగా విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలనీ కోరారు. నీట్ ఎగ్జామ్స్ నిర్యాకులను ఉద్యోగం నుంచి తొలగించి, వారిపై కేసులు నమోదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ప్రజా పరిరక్షణ సమితి నేతలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలి..అని అన్నారు. ఈ కార్యక్రమం లో ప్రజా పరిరక్షణ సమితి నేతలు పద్మా నంద యోగి, డేవిడ్, శీను, శివమణి, సూరిబాబు, మోహన్ రెడ్డి, రవి కుమార్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేస్తున్న ఏవో మహేశ్వర్ రెడ్డి



పాములపాడు మే 13 యువతరం న్యూస్ : మండల కేంద్రమైన పాములపాడు ఉన్న మన గ్రోమోర్ ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి మహేశ్వర్ రెడ్డి తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ ఎరువుల దుకాణాలను నిర్వహిస్తున్న డీలర్లు యూరియా డీఏపి పలు రకాలుగా చెందిన ఎరువులను బ్లాక్ మార్కెట్ కు తరలించిన స్టాక్ పాయింట్ లో హెచ్చుతగ్గులు చూపించిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే ఎరువులను రైతన్నలకు విక్రయించాలని సూచించారు ఖరీఫ్ సీజన్ కు సరిపడ ఎరువులు దుకాణాలకు రానున్నట్లు వెల్లడించారు అధిక ధరలకు ఎరువులను విత్తనాలను విక్రయించినట్లు ఎరువుల దుకాణాలపై ఫిర్యాదులు వస్తే లైసెన్సులను రద్దు చేస్తామని ఆయన హెచ్చరించారు

## నేర నియంత్రణ , ప్రజల భద్రతే లక్ష్యం



రాత్రి వేళల్లో కొనసాగుతున్న విజిబుల్ పోలీసింగ్ .





కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ : కర్నూలు ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు కర్నూలు జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం 'విజిబుల్ పోలీసింగ్' కార్యక్రమాన్ని విస్తృతంగా కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా నేరాల నియంత్రణకు అనుమానాస్పద వాహనాలను తనిఖీలు చేపడుతున్నారు. అనుమానస్పద వ్యక్తుల వేలిముద్రలను సేకరిస్తున్నారు . కర్నూలు, ఎమ్మిగనూరు, పత్తికొండ, ఆదోని సబ్ డివిజన్ లలో విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. కర్నూలు పట్టణంలో కర్నూల్ రెండవ పట్టణ సిఐ శ్రీధర్ , కోడుమూరు సిఐ తబ్రేజ్ ల ఆధ్వర్యంలో విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. బ్లూ కోల్ట్స్ బృందాలు మరియు క్యూఆర్టీ పోలీసు బృందాలు పాల్గొని కట్టుదిట్టంగా విజిబుల్ పోలీసింగ్ చేపట్టారు. డ్రంక్ & డ్రైవ్ పరీక్షలు నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణకు "స్టాప్, ఫేస్ వాష్ అండ్ గో" కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ప్రజలు పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద ఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 112 కు లేదా డయల్ 100కు గాని సమాచారం ఇవ్వాలని సూచించారు.

## ఘనంగా కృష్ణయ్య చెట్టి జయంతి వేడుకలు

తల సేమియా పిల్లల్ని రక్తదానం చేసి ఆదుకుందాము.

ఆంధ్రప్రదేశ్ అవోపా రాష్ట్ర కన్వీనర్ గోనూరు యుగంధర్ శెట్టి.

కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ : అవోపా సంస్థ వ్యవస్థాపకులు కె.ఆర్.కృష్ణయ్య చెట్టి జన్మదిన వేడుకలను అవోపా సంస్థ రాష్ట్ర కన్వీనర్ గోనూరు యుగంధర్ శెట్టి ఆధ్వర్యంలో కర్నూల్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని కర్నూలు పట్టణంలోని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ బ్లడ్ బ్యాంక్ నందు అవోపా సంస్థ ప్రతినిధులు వాలంటరీ బ్లడ్ డొనేషన్ క్యాంప్ ఏర్పాటుచేసి 9 మంది రక్తదానం చేశారు.ఈ సందర్భంగా గోనూరు యుగంధర్ శెట్టి మాట్లాడుతూ నూతనంగా ప్రారంభమైన రక్త మరియు కంటి దాన కమిటీకి రాష్ట్ర కన్వీనర్ గా నియమించిన పగలపాటి కనకరాజుకి ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అందులో భాగంగా బుధవారం నాడు అవోపా సంస్థ వ్యవస్థాపకులు కె ఆర్ కృష్ణయ్య చెట్టి జయంతిని పురస్కరించుకొని కర్నూల్ రెడ్ క్రాస్ సంస్థలో అవోపా సంస్థ బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేయడమైనది. తక్కువ సమయంలో కూడా 9 మంది రక్తదానం చేశారని అన్నారు. రక్తదానం చేసిన వారి



వివరాలు లగిశెట్టి కిషోర్, మేడా విజయ్ కుమార్, బి పోలేపల్లి సురేష్, సిహెచ్.శోభన్ బాబు, ఎం.విజయ్ కుమార్, సి. సోమన్న, కొండ శబరిష్, అరవింద్, డాక్టర్ వాసవి దేవి, మరియు గోనూరు యుగంధర్ శెట్టి మొదలగు వారు రక్తదానం చేశారు. వీరందరికీ పేరు,పేరునా నా నుండి ఏపీ అవోపా నుండి వారి కుటుంబానికి భగవంతుని ఆశీస్సులు ఉండాలని,మీ బ్లడ్ వలన ఒక ప్రాణాన్నే కాదు ఓ కుటుంబాన్ని ఆదుకున్నారు.కనుక మీకందరికీ ప్రత్యేకమైన అభినందనలు తెలియజేస్తున్నాను అని అన్నారు. కార్యక్రమం అనంతరం రక్తదానం చేసిన వారందరికీ రెడ్ క్రాస్ చీఫ్ మెడికల్




ఆఫీసర్ కుమారస్వామి రెడ్డి ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అవోపా సంస్థ ప్రతినిధులు మరియు రెడ్ క్రాస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 15 వ తేదీన పాణ్యం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్) నిర్వహణ

కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో

ప్రజల నుండి వినతుల స్వీకరణ.

జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి.

కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ :ఈ నెల 15 వ తేదీన పాణ్యం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్) నిర్వహణ లో భాగంగా కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజల నుండి వినతులను స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి ఒక ప్రకటన లో తెలిపారు. కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్) నిర్వహించడం జరుగుతుందని, ఇందులో భాగంగా వచ్చే శుక్రవారం 15 వ తేదీన కల్లూరు ఎంపిడిఓ కార్యాలయంలో పాణ్యం నియోజకవర్గ స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్) ను నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. కల్లూరు




ఎంపీడీవో కార్యాలయంలో 15 వ తేదీ ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. జిల్లా కలెక్టర్, పాణ్యం ఎమ్మెల్యే,



అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని, కల్లూరు, ఓర్వకల్లు మండలాలు, కర్నూలు నగర పరిధిలోని 16 వార్డ్ లలో ఉన్న ప్రజలు తమ సమస్యలను తెలుపుకోవచ్చని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## జలధార జలహారతితో నీటి వనరుల పునరుజ్జీవం

246 చెరువుల పునరుద్ధరణకు ప్రణాళికలు.

48,488 నీటి సంరక్షణ నిర్మాణాలకు శ్రీకారం.

148 (ట్యాంక్ బెడ్ల) చెరువు పూడికతీత పనులతో చెరువుల నీటి నిల్వ సామర్థ్యం రెట్టింపు.

86 చెరువుల గట్లను బలోపేతం.

48 తూములు, 37 అలుగుల మరమ్మతులతో పాత సాగునీటి వ్యవస్థకు కొత్త జీవం.

484 గ్రామాల్లో రైతు సంఘాల పర్యవేక్షణలోనే పనులు జరుగుతుండటంతో పారదర్శకతకు పెద్దపీట.

కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం 'జలధార-జలహారతి' ద్వారా జిల్లాలోని చెరువులు, కుంటలు పునరుజ్జీవం పోసుకుంటున్నాయి. దశాబ్దాలుగా జిల్లాను వెన్నాడుతున్న కరువు రక్కసిని తరిమికొట్టేందుకు జిల్లా యంత్రాంగం సరికొత్త వ్యూహంతో ముందుకు సాగుతోంది. జిల్లా కలెక్టర్ డా. సిరి దిశా నిర్దేశంలో 'జలధార-జలహారతి' పథకం కింద సాగునీటి శాఖ మరియు జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రణాళికాబద్ధమైన పనులతో భూగర్భ జల నిధిని పెంచే దిశగా సాగునీటి శాఖ మరియు జిల్లా నీటియాజమాన్య సంస్థ (డ్వామా) అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేస్తున్నారు. జిల్లాలోని సాగునీటి వనరులకు ఊపిరి పోయడంలో భాగంగా 246 చెరువుల పునరుద్ధరణకు ప్రణాళికలు సిద్ధం చేసి, పనుల అమలుకు శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా 48,488 నీటి సంరక్షణ నిర్మాణాలను (డబ్ల్యూ సి స్ట్రక్చర్స్ ) చేపట్టాలని నిర్ణయించారు. 181 ఫీడర్ ఛానల్స్, 148 (ట్యాంక్ బెడ్ల)చెరువు పూడికతీత పనులతో చెరువుల నీటి నిల్వ సామర్థ్యం రెట్టింపు అయ్యింది. 86 చెరువుల గట్లను బలోపేతం చేసి, భవిష్యత్ వరదలను తట్టుకునేలా తీర్చిదిద్దుతున్నారు. 48 తూములు, 37 అలుగుల మరమ్మతులతో పాత సాగునీటి వ్యవస్థకు కొత్త జీవం పోశారు."సాగునీటి సంఘాల బాధ్యత" నినాదంతో రైతులను ఈ యజ్ఞంలో భాగస్వామ్యం చేయడం రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశ్యం. జిల్లాలోని 484 గ్రామాల్లో రైతు సంఘాల పర్యవేక్షణలోనే పనులు జరుగుతుండటంతో పారదర్శకతకు పెద్దపీట వేసినట్లయ్యింది.

**ఉపాధికి ఆసరా - రైతుకు భరోసా.**

ఈ జల ధార ప్రాజెక్టును మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంతో (ఎంజిఎన్ఆర్ఈజిఎస్) అనుసంధానం చేయడం వల్ల రెట్టింపు ప్రయోజనం కలుగుతోంది. ఇప్పటికే 2180 పనులు మంజూరై వేగంగా సాగుతున్నాయి. గ్రామీణ ప్రాంత కూలీలకు చేతినిండా పని దొరుకుతుండగా, రైతులకు శాశ్వత



సాగునీటి భరోసా లభిస్తోంది.

**జలధార-జలహారతి తో జల సిరి.**

జలధార-జలహారతి ద్వారా పడే ప్రతి వర్షపు చుక్కను భూమిలోకి పంపి, భవిష్యత్ తరాలకు జలనిధిని అందించడమే మా సంకల్పం. రాయలసీమ ముఖ ద్వారమైన కర్నూలు జిల్లాను కరువు రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా మేము చేస్తున్న ఈ కృషికి ప్రజల సహకారం మరువలేనిది. ఇప్పటికే 1155 పనులు ముమ్మరంగా సాగుతున్నాయి, అతి త్వరలోనే మిగిలిన పనులను కూడా పూర్తి చేసి జలసిరి తో నింపుతాం.

## 75% సబ్సిడీపై మేలైన పశుగ్రాస విత్తనాలను రైతులకు పంపిణీ

పశుపోషణకు చేయూత డాక్టర్ ఆర్ నాగరాజు

(డోన్ ప్రతినిధి మే 13 యువతరం న్యూస్) : రైతులకు 75% సబ్సిడీతో మేలైన పశుగ్రాస విత్తనాలు పంపిణీ. వ్యవసాయ రంగంతో పాటు పాడి పరిశ్రమకు చేయూతనందిస్తుంది. ప్రభుత్వం పశు పోషణకు మేలైన గడ్డి విత్తనాలను 75% సబ్సిడీతో ప్రభుత్వం రైతు సేవ కేంద్రాల ద్వారా,పశువైద్యశాల ద్వారా సరఫరా చేస్తుంది. డోన్ ప్రాంతీయ పశు వైద్య శాలలో 13.05.2026 రైతులకు రాయితీతో పశు గ్రాస విత్తనలను పంపిణి చేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్. ఆర్. నాగరాజు అసిస్టెంట్ డైరెక్టర్ డోన్ వారు పాల్గొని రైతులకు పశుగ్రాసం గురించి అవగాహన కల్పించడం అయినది. రైతులు వర్షాధారంగా కానీ నీటి వసతి ఉన్న పొలం లో విత్తనాలను వేసుకోవాలని సూచించారు.ప్రతి రైతు తమ పొలంలో 10% పశు గ్రాసాన్ని సాగు చేయాలని తెలిపారు.డోన్ మండలం లోని పశు వైద్యశాలలు మరియు రైతు సేవ కేంద్రాల ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన పశుగ్రాస విత్తనాలను సరఫరా చేయుటకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. స్థానికంగా డిమాండ్ ఎక్కువగా ఉన్న సి ఎస్ హెచ్-24 జొన్న రక్తము మరియు ఆఫ్రికన్ డాల్ యొక్క మొక్కజొన్న రకం పశుగ్రాస విత్తనాలను 75% సబ్సిడీతో సరఫరా చేయడం జరుగుతుంది.20 సెంట్లు నుండి ఎకరంకు వ్యవసాయ పొలం కలిగి ఉన్న సన్నా, చిన్న కారు రైతులకు 5 నుండి 20 కిలోల వరకు సరఫరా చేస్తాము.మార్కెట్లో 5 కిలోలు సిఎస్ హెచ్- 24 జొన్నరకం ప్యాకెట్ విలువ రూ:460 ఉండగా ప్రభుత్వం రూ:345 సబ్సిడీగా భరిస్తుంది.రైతు కేవలం ప్యాకెట్ 5 కిలోల ప్యాకెట్ను రూ:115 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది.అదే విధంగా 5 కిలోల మొక్కజొన్న రకం ప్యాకెట్ విలువ రూ: 340 ఉండగా ప్రభుత్వం రూ:255 రూపాయలు సబ్సిడీగా భరిస్తుంది.రైతు కేవలం 5 కేజీల ప్యాకెట్ రూ: 85 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది.ఈ విత్తనాలు పొలంలో చల్లుకుంటే రెండు మాసంలో పశుగ్రాసం చేతికి వస్తుంది. ఎకరాకు 15 నుండి 20 టన్నుల వరకు పశుగ్రాసం దిగుబడి వస్తుంది.6 నుండి 7 పశువులకు కనీసం 6 నెలలపాటు పశుగ్రాసానికి లోటు లేకుండా అందించవచ్చును.ఈ పశు గ్రాసం లో అత్యధికంగా 8 నుండి 10 శాతం వరకు మాంసకృతులతో పాటు కార్బోహైడ్రేట్స్ విటమిన్స్ ఖనిజలవనాలు పుష్కలంగా ఉంటాయి. రైతు సేవ కేంద్రాలలో సంప్రదించండి.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఆదేశాల మేరకు ఆర్ఎస్కే ద్వారా సర్టిఫై చేసిన నాణ్యమైన పశుగ్రాస విత్తనాలను అందుబాటులో ఉంచుతున్నాము. అర్హత,ఆసక్తి కలిగిన రైతులు ఈ యొక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సమీప ఆర్ఎస్కేలలోని పశు సంవర్ధక సహాయకులు మరియు పశుసంవర్ధక శాఖ సిబ్బందిని సంప్రదించండి. నాణ్యమైన





సి ఎస్ హెచ్-24 మరియు ఆఫ్రికన్ టాల్ మొక్కజొన్న విత్తనాలు తీసుకొని ఆధను దాటిపోకుండా చల్లుకోవాలి. ఈ కార్యక్రమంలో ఎం రఫీ, జి నవ్య, కృష్ణ సిబ్బంది పాల్గొన్నారు.

# రామగిరి తాండాలో ఆధ్యాత్మిక శోభ..
# ఆలయ నిర్మాణ పూజల్లో ప్రభాకర్ చౌదరి!



పామిడి, మే 13 యువతరం న్యూస్: మండల పరిధిలోని రామగిరి ఎగువ తాండాలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు శ్రీ మారెమ్మ తల్లి దేవాలయాల నవనిర్మాణ పూజా కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.ముఖ్య అతిథిగా మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. స్వామివారికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ నిర్మాణ పనులను పరిశీలించారు.

**ఆలయ నిర్మాణానికి విరాళం**

ఆధ్యాత్మిక చింతనతో పాటు సామాజిక బాధ్యతను చాటుకుంటూ, దేవాలయ నిర్మాణ పనుల నిమిత్తం ప్రభాకర్ చౌదరి తన వంతు సహాయంగా ?5,000 నగదును విరాళంగా అందజేశారు. భక్తి భావంతో చేపట్టిన ఈ కార్యానికి తన మద్దతు ఎప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.గ్రామాల్లో దేవాలయాల నిర్మాణం వల్ల ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది. భవిష్యత్ తరాలకు మన సంస్కృతిని అందించే ఇలాంటి కార్యక్రమాల్లో భాగస్వామి కావడం సంతోషంగా ఉంది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, సంఖ్యలో భక్తులు పాల్గొని పూజా కార్యక్రమాలను జయప్రదం చేశారు.

# కర్నూలు సర్వజన ఆసుపత్రి ద్వారా
# ప్రజలకు సంతృప్తికరమైన సేవలు అందించాలి







**ఆసుపత్రి కి అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం.**

**రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త.**

కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ : కర్నూలు సర్వజన ఆసుపత్రి కి కావలసిన అన్ని సౌకర్యాలను సమకూర్చుచున్నామని , ప్రజలకు సంతృప్తికరమైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం మరియు ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి. జి.భరత్ గుప్త మంగళవారం ఉదయం కర్నూలు మెడికల్ కాలేజీ సమావేశ మందిరంలో మంత్రి భరత్ గుప్త ఆధ్వర్యంలో మెడికల్ కాలేజ్ మరియు సర్వజన ఆసుపత్రి డెవలప్మెంట్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పలు విషయాలపై సమీక్షించి సూచనలు జారీ చేశారు. ఈ మధ్య మార్చురీలో డబ్బులు తీసుకుంటున్నారు అన్న విషయం మీడియా ద్వారా తెలిసిందని అన్నారు. ఈ విషయం పై విచారించగా డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తులు మార్చురీలో గత 15 సంవత్సరాల నుండి ప్రభుత్వము నుండి ఎటువంటి జీత భత్యాలు లేకుండా స్వచ్ఛందంగా సేవలు అందిస్తున్నారని తెలుసుకున్నారు. వెంటనే వారిని ఔట్సోర్సింగ్ లో పారిశుద్ధ కార్మికులుగా తీసుకొని వారికి జీత భత్యాలు చెల్లించి వారు ప్రజల నుండి సొమ్ము వసూలు చేయకుండా చూడాలని మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. ప్రభుత్వాసుపత్రిలో దాదాపు 400 ఏసీలు ఉండగా అందులో 300 చాలా పాతవి తరచూ రిపేర్లు చేయవలసిన అవసరం ఉన్నదని తెలుసుకున్న మంత్రి దశలవారీగా ఆసుపత్రి నిధులతో క్రొత్త వాటిని ఏర్పాటు చేయాలని ఏఎంసీ ద్వారా ఏసీలు మరమ్మతులు చేయించుకోవాలని అవసరమైన మేరకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని సూపరిండెంట్ను ఆదేశించారు. కోవిడ్ సమయంలో ఏర్పాటు చేసిన ఏడు ఆక్సిజన్ ప్లాంట్లను వాడుకులోకి తీసుకుని రావడానికి అవసరమైన ప్రణాళికలు సమర్పించవలసిందిగా ఆదేశించారు. సర్వజన ఆసుపత్రి ఎల్లప్పుడూ పరిశుభ్రముగా ఉండే విధంగా కాంట్రాక్టర్ అధికారులకు సహకరించాలని అధికారుల సూచనల మేరకు కాంట్రాక్టర్ సిబ్బందిని నియమించి ప్రజల నుండి ఐ విఆర్ఎస్ ద్వారా మంచి ఫీడ్బ్యాక్ వచ్చే విధంగా చర్యలు ఉండాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు.నర్సింగ్ సిబ్బంది యొక్క సేవలను సున్నితమైన ప్రదేశాల్లో ఇబ్బంది కలగకుండా స్వల్ప మార్పులు చేర్పులు చేసుకుని వారి ద్వారా రోగుల కు మంచి సేవలు అందించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆసుపత్రికి ఇంకా అవసరమైన వెంటిలేటర్లు , లైఫ్ సపోర్టింగ్ ఎక్విప్మెంట్ , బెడ్లు , ట్రాలీలు మొదలగునవి సమకూర్చుతామని తెలిపారు.ఆసుపత్రిలో ఉన్న జనరేటర్లు ఆటోమేటిక్ గా పనిచేసే విధంగా సమర్థవంతంగా ఉండాలని , 50 సీసీటీవీ ల ద్వారా అన్ని విషయాల పై నిరంతర పర్యవేక్షణ జరుగుతూ ఉండాలని, అన్ని స్కానర్లు ఏఎంసీ వినియోగించుకొని ఎల్లప్పుడు పనిచేస్తూ ఉండాలని ఆదేశించారు. 1956 సంవత్సరంలో నిర్మించిన శుశ్రుత భవన ములో అందించే వైద్య సేవలు వీలైనంత త్వరగా ఐపిడి భవనం కు మార్చే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రోగుల సహాయకులకు నిర్మించ తలపెట్టిన విశ్రాం సదన్ త్వరగా కార్యరూపం దాల్చే చర్యలు తీసుకోవాలని , ఆసుపత్రిలో పేరుకుపోయిన కాలం చెల్లిన మందులు వెంటనే తరలించే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మరియు మెడికల్ కాలేజీలకు రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించే విషయాలు ఉన్నట్లయితే వెంటనే తన దృష్టికి తీసుకొని రావాలని అధికారులను కోరారు. ప్రజలకు సంతృప్తికరమైన మంచి వైద్య సేవలు అందించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని మంత్రి భరత్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ చిట్టి నరసమ్మ , జి జి హెచ్ సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ నాగేశ్వరరావు ,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మి , అడ్మినిస్ట్రేటర్ సింధు సుబ్రహ్మణ్యం , హాస్పిటల్ డెవోలోప్ కమిటీ మెంబర్ లు డాక్టర్ ప్రవీణ్, సాయి ప్రదీప్ , స్టేట్ క్యాన్సర్ యూనిట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్ , ఏపీఎంఐడిసి ఈ ఈ చిరంజీవులు, డిఎంహెచ్వో కామేశ్వర ప్రసాద్ , డెప్యూటీ భాస్కర్ , జిల్లా సర్వైవలెన్స్ ఆఫీసర్ డాక్టర్ విశ్వేశ్వర్ రెడ్డి , ఎన్టీఆర్ వైద్య సేవ డాక్టర్ భాస్కర్ రెడ్డి , డి ఐ ఓ డాక్టర్ ఉమా, డాక్టర్ లు శివబాల, కిరణ్ మొదలగు వారు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో కేంద్ర ప్రభుత్వం ఆటలాడుతోంది

**జిల్లా ఐ యన్ టి యు సి నాయకులు.**

కర్నూలు ప్రతినిధి మే 13 యువతరం న్యూస్: దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నీట్ (నీట్) పరీక్ష పేపర్ లీక్ ఘటనపై కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని జిల్లా ఐ యన్ టి యు సి నాయకులు తీవ్రంగా ఖండించారు. బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఐ ఎన్ టి యు సి నాయకులు మాట్లాడుతూ, వరుసగా జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకులు దేశ విద్యా వ్యవస్థపై ప్రజల నమ్మకాన్ని దెబ్బతీస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలు జిల్లా ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు బి బతుకన్న మాట్లాడుతూ, విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి పరీక్షలకు సిద్ధమవుతుంటే, ప్రభుత్వ వైఫల్యం కారణంగా వారి భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందన్నారు. ముఖ్యంగా ఇలాంటి ఘటనలు కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీ పాలిస్తున్న రాష్ట్రాల్లోనే తరచూ జరుగుతున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం ఎలాంటి కఠిన చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని విమర్శించారు. సిటీ ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు రేపల్లె ప్రతాప్ మాట్లాడుతూ, గతంలో కూడా నీట్ పరీక్షల్లో మాస్ కాపీయింగ్, పేపర్ లీక్ ఘటనలు చోటు చేసుకున్నాయని, అయినప్పటికీ ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరమన్నారు. గతంలో ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సంబంధిత శాఖ మంత్రులు నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేసేవారని, కానీ ప్రస్తుతం ఉన్న పాలకులు కనీసం ప్రజల ముందుకు వచ్చి వివరణ ఇవ్వలేని పరిస్థితిలో ఉన్నారని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తును రక్షించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని పేర్కొంటూ, సంబంధిత కేంద్ర మంత్రి వెంటనే రాజీనామా చేయాలని, అలాగే ఈ వ్యవహారంలో విఫలమైన రాజస్థాన్ ముఖ్యమంత్రి కూడా నైతిక బాధ్యత తీసుకుని పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ మరియు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి విద్యార్థులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు. నీట్ పరీక్ష పేపర్ లీక్ ఘటనపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు పర్యవేక్షణలో ప్రత్యేక దర్యాప్తు జరిపి, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్టియుసి నాయకులు డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పరీక్షా నిర్వహణలో పటిష్టమైన భద్రతా



చర్యలు చేపట్టాలని సూచించారు. దేశ యువత భవిష్యత్తుతో రాజకీయాలు చేయడం మానుకుని, విద్యా వ్యవస్థ పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కర్నూలు నియోజకవర్గ ఇంచార్జి అనంత రాజేంద్రప్రసాద్, పేపర్ మిల్లు సీనియర్ ఐ ఎన్ టి యు సి నాయకులు మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## అమృతధార ద్వారా మజ్జిగ పంపిణీ



రేపల్లె, మే 13, యువతరం న్యూస్: ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో అమృత ధార కార్యక్రమంలో భాగంగా బుధవారం దాహార్తులకు కాలేపల్లి హారిక సాయికుమార్ సహకారంతో అమృతతుల్యమైన చల్లని మజ్జిగను అందించారు. కార్యక్రమంలో పొన్నూరు గౌరీ రామకుమారి, మెడతాటి విజయ, చుండూరి ఇందుమతి, కాలేవల్లి భారతలక్ష్మి, వంకాయల శైలజ, ఎందురి సువర్ణ, దుంపకుమారి తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన తిక్కారెడ్డి



పెద్దకడబూరు మే 13 (యువతరం న్యూస్ ప్రతినిధి) : పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామానికి చెందిన టీడీపీ యువనేత చాకలి చంద్రశేఖర్ నూతన గృహ ప్రవేశానికి బుధవారం టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి తిక్కారెడ్డి, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి నరవ శశిరేఖ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, చంద్రశేఖర్ కు శుభాలు కలగాలని అలాగే కుటుంబమంతా పది కాలాలపాటు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు సిద్ధప్ప గౌడ్, వీరేష్ గౌడ్ కూడా పాల్గొన్నారు.

# 5వేలు ఆర్థిక సహాయం

**బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందిస్తున్న దృశ్యం**





పాములపాడు మార్చి 13 యువతరం న్యూస్ :-మండల పరిధిలోని వేంపెంట గ్రామానికి చెందిన జలగాని నాగార్జున రెడ్డి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకుని, మాజీ సర్పంచ్ టేకూరి.రామసుబ్బమ్మ వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రామసుబ్బమ్మ ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, సింగపూర్ తెలుగు సమాజం ఉపాధ్యక్షుడు డాక్టర్ టేకూరి.నాగేశ్వరరావు తరఫున 5,000/- రూపాయల ఆర్థిక సహాయం అందించారు. నాగార్జున రెడ్డి మృతి గ్రామానికి తీరని లోటని పేర్కొంటూ, ఆ కుటుంబానికి అన్ని విధాలుగా తోడుగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బోనపల్లె సత్యరాజు, బూత్ కన్వీనర్ బోనపల్లె వినయ్ కుమార్, బొమ్మ రాజేశ్, చెంచాని వేమారెడ్డి, రమేష్ రెడ్డి,వేమా రెడ్డి, నారాయణ రెడ్డి, చిన్నస్వామి ఆచారి, సుబ్బారావు, రత్నాకర్, , శేషి రెడ్డి, సురేష్, మురహరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులకు అవగాహన



కొత్తపల్లి 13 మే యువతరం న్యూస్ : ఉద్యాన శాఖ, పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ ఆద్వర్యం లో మండల పరిధిలోని గోకవరం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుల్లో ఆయిల్ పామ్ పంటలపై ఉద్యానవన అధికారి కె చందన పతంజలి మేనేజర్ రమణరెడ్డి రైతులకు అవగాహన కల్పించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగు చేసే రైతుకు ఒక ఎకరానికి 50 మొక్కలు చొప్పున ఖచ్చితంగా అందిస్తామన్నారు. హెక్టార్కు 10,500 రూపాయల చొప్పున ఆయిల్ ఫామ్ పంట ఖర్చులకు అంతర్ పంట సాగు కొరకు ప్రోత్సాహం అందిస్తామన్నారు. ఆయిల్ ఫామ్ మొక్కలు సాగు చేసుకుంటే నాలుగో సంవత్సరం నుంచి 25 సంవత్సరాల పాటు దిగుబడి ఇస్తుందని వారు తెలిపారు. ఈ పంట సాగు చేసుకునేందుకు ప్రధానంగా నీటి వసతి కలిగి ఉండాలన్నారు.ఆసక్తి గల రైతులు తమ గ్రామ రైతు సేవ కేంద్రాల్లో సంప్రదిస్తే పతాంజలి కంపెనీ సిబ్బంది మరియు ఉద్యాన శాఖ ద్వారా రైతులకు మొక్కలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో క్రాప్ట్ మేనేజ్మెంట్ రవళి, నరసింహారావు రైతులు పాల్గొన్నారు.

# నేడే శ్రీ మద్దిలేటి నరసింహ
# స్వామివారి ఉండి లెక్కింపు



(బేతంచెర్ల ప్రతినిధి మే 13 యువతరం న్యూస్ ) : నంద్యాల జిల్లా బేతంచెర్ల మండలంలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామ సమీపాన వెలసిన శ్రీ లక్ష్మీ నరసింహ ఘన మద్దిలేటి స్వామి వారి 14-05-2026 న హుండీ లెక్కింపు. దేవదాయ శాఖ, శ్రీ మద్దులేటి నరసింహ స్వామివారి దేవస్థానం, శ్రీ స్వామివారికి, అమ్మవారికి భక్తులు సమర్పించిన ముడుపులు కానుకల హుండీ లెక్కింపు తేది. 14-05-2026 అనగా గురువారం నాడు జరగనుంది. 31-03-2026 నుండి 13-05-2026 వరకు అనగా 44 రోజులకు భక్తులు సమర్పించిన ముడుపులు లెక్కించనున్నారు. ఉపకమీషనర్ మరియు కార్యనిర్వహణాధికారి ఎం రామాంజనేయులు ఆధ్వర్యంలో దేవదాయ శాఖ తనిఖీ అధికారి డి.రమేష్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు.కార్యక్రమం జరగనున్నది.

# దళిత క్రైస్తవులకు
# ఎస్సీ హోదా కొనసాగించాలి

**బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు గుదిపిద సామేలు డిమాండ్**




మంత్రాలయం మే 13 (యువతరం న్యూస్ ప్రతినిధి) : దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలని రాజకీయ చైతన్య సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం మంత్రాలయంలో ఆయన మాట్లాడుతూ, దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలని డిమాండ్ చేశారు. దీని కోసం గురువారం మంత్రాలయంలో బీఎస్పీ ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీ తహసీల్దార్ కార్యాలయం వద్ద ఉంటుందని, దళిత క్రైస్తవులు, దళిత ప్రజా సంఘాల నాయకులు తరలిరావచ్చి విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వెల్నెస్ సెంటర్





రేపల్లె, మే 13, యువతరం న్యూస్: గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రభుత్వం వెల్నెస్ సెంటర్ లు ఏర్పాటు చేస్తుందని మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ పేర్కొన్నారు. రేపల్లె రూరల్ మండలంలోని సింగుపాలెం గ్రామంలో వెల్‌నెస్ సెంటర్ నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం వెల్‌నెస్ సెంటర్ల నిర్మాణానికి ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. సింగుపాలెం గ్రామ ప్రజలకు ఈ సెంటర్ ద్వారా ఆరోగ్య సేవలు మరింత చేరువ అవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు రేపల్లె రామాంజనేయులు, వడ్డి లక్ష్మోజి, కొలసాని రాము, బసవపున్నయ్య, గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందని నాయకులు హామీ ఇచ్చారు.

## అటెన్షన్ ప్లీజ్.. గుళ్లకు వెళ్లే ప్రయాణికులుకు ముఖ్య గమనిక.. ట్రైన్‌లో వీటిని అస్సలు తీసుకెళ్లొద్దు!

సుదూర ప్రయాణాలకు తక్కువ ఖర్చుతో ప్రయాణించాలంటే రైల్వేలు ఉత్తమ మార్గం. ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్ అయిన భారతీయ రైల్వేలో నిత్యం అనేకమంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు. భక్తుల రద్దీ, భద్రతా దృష్ట్యా రైల్వేశాఖ నిత్యం కొత్త రూల్స్‌ను అందుబాటులోకి తెస్తుంటుంది. కానీ చాలా మంది ప్రయాణికులకు ఇవి తెలియక.. రూల్స్ అతిక్రమించి ఫైన్ కట్టడం, లేదా జైలు శిక్షను అనుభవిస్తున్నారు. భారతీయ రైల్వేలో నిత్యం లక్షల మంది ప్రజలకు ప్రయాణాలు సాగిస్తున్నారు. రైళ్లో ప్రయాణించే వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతంది. ఈ నేపథ్యంలో ప్రయాణికుల భద్రతా దృష్ట్యా రైల్వేశాఖ అనేక మార్పులు తీసుకొస్తుంది. అందులో భాగంగానే కొన్ని కొత్త నియమాలను కూడా జోడిస్తుంది. వీటి గురించి తెలియక చాలా మంది.. రూల్స్‌ను అతిక్రమించి.. జైలు పాలు అవుతున్నారు. కాబట్టి తాజాగా ట్రైన్‌లో ప్రయాణించేప్పుడు తీసుకెళ్లకూడని వస్తువుల్లో మరి కొన్నింటిని యాడ్ చేసింది. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం. చాలా మంది ప్రయాణీకులకు స్టవ్‌లు, గ్యాస్ సిలిండర్లు, మండే రసాయనాలు, పటాకులు, గ్రీజు, పేలుడు పదార్థాలు వంటి వస్తువులు రైళ్లలో నిషేధించబడ్డాయని తెలుసు. కానీ మన తినే వస్తువుల్లో కూడా కొన్నింటి ట్రైన్‌లో తీసుకెళ్లడం నిషేదమని మీకు తెలుసా?.. అవునూ ట్రైన్ జర్నీలో ఎండిన కొబ్బరి కాయలను తీసుకెళ్లడాన్ని రైల్వేశాఖ నిషేదించంది. ఎందుకంటే దీని బయటి పొర గరుకుగా ఉండి, ఏదైనా ప్రమాదం జరిగితే త్వరగా మండే స్వభావాన్ని కలిగి ఉంటుంది కాబట్టి రైల్వే చట్టంలోని సెక్షన్ 164, 165 ప్రకారం ఈ ఎండు కొబ్బరిని ప్రమాదకరమైన వస్తువుల జాబితాలో చేర్చారు. ఈ రైల్వేశాఖ నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా ఎండు కొబ్బరి కాయలను ట్రైన్‌తో తీసుకెళ్తే వాళ్లు భారీ జరిమానా లేదా జైలు శిక్షను ఎదుర్కోవలసి ఉంటుంది. రైల్వే చట్టంలోని సెక్షన్ 164 ప్రకారం, అనుమతి లేకుండా మండే లేదా ప్రమాదకరమైన వస్తువులను తీసుకెళ్తే రూ. 1,000 నుండి రూ. 5,000 వరకు జరిమానా విధించవచ్చు. కొన్నిసార్లు 3 ఏళ్లవరకు జైలు శిక్ష కూడా విధించవచ్చు. అయితే ఎక్కడికైనా తీర్థయాత్రలకు వెళ్లే భక్తులు.. మతపరమైన ప్రయోజనాల కోసం తమ పూజ సామాగ్రిలో భాగంగా ఒకటి లేదా రెండు కొబ్బరికాయలను తీసుకెళ్లవచ్చు. కానీ పెద్ద మొత్తం వాటిని తీసుకెళ్తే మీరు జరిమానా తప్పదు. అలాగే రైల్వే చట్టం, 1898 ప్రకారం, రైళ్లలో మద్యం సేవించడం లేదా మాదకద్రవ్యాల ప్రభావంతో ప్రయాణించడం ఖచ్చితంగా నిషేధించబడింది. హైడ్రోక్లోరిక్ యాసిడ్, టాయిలెట్ క్లీనింగ్ యాసిడ్, గడ్డి, ఎండిన ఆకులు, వ్యర్థ కాగితాల కట్టలు, నూనె, గ్రీజు, ఇతర మండే లేదా ప్రమాదకరమైన పదార్థాలు వంటి ప్రమాదకర రసాయనాలను కూడా ట్రైన్‌లో తీసుకెళ్లకూడదు.

## బ్లాక్ ఫ్రైడే సేల్స్.. హొటళ్ల బుకింగ్‌పై భారీ తగ్గింపు!



ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్‌అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు.. బ్లాక్ ఫ్రైడే సేల్ సమయంలో హొటళ్లపై డిస్కౌంట్లు అందుబాటులో ఉన్నాయి. ఇది హొటల్ గదులు, విమానాలు, ప్యాకేజీల కోసం బుకింగ్ చేసుకోవడానికి మంచి సమయం. ముఖ్యంగా రాడిసన్ హొటల్స్ వంటి బ్రాండ్‌లు, ఎక్స్‌పీడియా వంటి ప్లాట్‌ఫారమ్‌లు ఆఫర్లను అందిస్తున్నాయి. ఈ ఆఫర్లు త్వరగా ముగిసిపోతాయి. అందుకే త్వరగా బుక్ చేసుకోవడం మంచిది. ఈ బ్లాక్ ఫ్రైడే అమ్మకాలు తరచుగా నవంబర్ ప్రారంభంలో ప్రారంభమవుతాయి. డిసెంబర్ మధ్యకాలం వరకు ఉంటాయి. ఇది ప్రయాణికులు తమ 2026 ప్రణాళికల గురించి ఆలోచించడానికి సమయం ఇస్తుంది. రాబోయే వారాల్లో దుకాణదారులు హిల్టన్ వంటి ప్రధాన బ్రాండ్ల నుండి మ్యూజియం నుంచి హొటల్స్ వరకు అనేక రకాల హొటల్స్ అందుబాటులో ఉంటాయి. మారియట్ బోన్‌వోయ్ సేల్ దాని యాప్ ద్వారా బుక్ చేసుకునే ప్రయాణికులకు అత్యధిక డిస్కౌంట్‌లను అందిస్తుంది. ఈ బుకింగ్‌పై 25% తగ్గింపును అందిస్తుంది. వసతిపై 40% వరకు తగ్గింపును కూడా అందిస్తోంది. అంటు మీరు ఎక్కడైన ట్రావెల్ చేసినప్పుడు హొటల్ గదులను తక్కువ ధరల్లోనే బుక్ చేసుకోవచ్చు. ట్రావెల్ ఏజెన్సీ నెట్‌వర్క్ ఎన్వాయ్జ్ సగం తగ్గింపుతో ట్రిప్‌లను అందిస్తుందని న్యూస్ సర్వీస్ నివేదించింది. అయితే ఈ బుకింగ్స్‌లో నిబంధనలను తప్పకుండా పాటించాలి. ప్రీపెయిడ్ చెల్లింపులు, ఆఫర్‌ల పట్ల జాగ్రత్త వహించండి. బ్లాక్‌అవుట్ తేదీలు చాలా ఉంటాయని గుర్తించుకోండి. ప్రారంభ రేట్లు తరచుగా వారం మధ్యలో లేదా ఆఫ్‌సీజన్ ప్రయాణానికి వర్తిస్తాయని తెలుసుకోండి. పొదుపు, సౌకర్యవంతమైన ప్రయాణికులకు ఈ సంవత్సరం డీల్స్ చాలా విలువైనది, డిస్కౌంట్ లగ్జరీ వెకేషన్లు, సాహసయాత్ర క్రూయిజ్‌ల నుండి రాత్రికి 100 కంటే తక్కువ ధర ఉన్న హొటళ్ల వరకు అందుబాటులో ఉంటాయి.

## వామ్మో.. వెండి ధర రూ.6 లక్షలు దాటనుందా..? షాకింగ్ న్యూస్!




అమెరికా మార్కెట్లో మొదలైన ఈ పతనం క్రమంగా యూరప్, ఆసియా మార్కెట్లకు వ్యాపించనుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను రక్షించుకునేందుకు ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను సర్దుబాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అ కష్టకాలంలో బంగారం, వెండితోపాటు బిట్‌కాయిన్, ఎథిరియం వంటి క్రిప్టోకరెన్సీలే.. ప్రస్తుతం మార్కెట్లో వెండికి భారీగా డిమాండ్ ఉంది. దీని ధర రోజురోజుకు భారీగా పెరుగుతోంది. ఎందుకంటే సిల్వర్‌ను ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర పరికరాల్లో వాడకం ఎక్కువగా ఉండటంతో దీని ధర మరింతగా పెరుగుతోంది. ప్రపంచ స్టాక్ మార్కెట్ చరిత్రలో కనీవిని ఎరుగని మహా పతనం ఇప్పటికే ప్రారంభమైందని ప్రపంచంలో అత్యధికంగా అమ్ముడైన పుస్తకాల్లో ఒకటైన 'రిచ్ డాడ్ పూర్ డాడ్' రచయిత, అమెరికన్ బిజినెస్‌మెన్ రాబర్ట్ కియోసాకి ఇన్వెస్టర్లను హెచ్చరించారు. ఆర్థిక సంక్షోభ సమయాల్లో సురక్షితమైన పెట్టుబడికి పేరున్న బంగారం, వెండి ధరలు మున్ముందు భారీగా పెరగనున్నాయని కియోసాకి అంటున్నారు. ప్రస్తుతం 50 డాలర్ల స్థాయిలో ఉన్న ఔన్స్ సిల్వర్.. త్వరలోనే 70 డాలర్లకు దూసుకుపోవచ్చని, వచ్చే సంవత్సరం చివరినాటికి 200 డాలర్లకు చేరుకోవచ్చని అంచనా వేశారు. ప్రస్తుతం ఢిల్లీ మార్కెట్లో కిలో వెండి రూ. 1.69 లక్షలు పలుకుతోంది. కియోసాకి అంచనాల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ వెండి 200 డాలర్లకు పెరిగితే.. దేశీయంగా కిలో వెండి రూ. 6.2 లక్షలకు చేరుకునే అవకాశం ఉంది. అమెరికా మార్కెట్లో మొదలైన ఈ పతనం క్రమంగా యూరప్, ఆసియా మార్కెట్లకు వ్యాపించనుందని ఆయన పేర్కొన్నారు. పెట్టుబడులను రక్షించుకునేందుకు ఇన్వెస్టర్లు తమ పోర్ట్‌ఫోలియోను సర్దుబాటు చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అ కష్టకాలంలో బంగారం, వెండితోపాటు బిట్‌కాయిన్, ఎథిరియం వంటి క్రిప్టోకరెన్సీలే పెట్టుబడుల విలువను పెంచగలవని ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో ఆయన పోస్ట్ చేశారు. కృత్రిమ మేధ (ఏఐ) కంపెనీల షేర్లలో ఏర్పడిన భారీ బుడగ ఎప్పుడైనా పేలవచ్చన్న ఆందోళనలతో ప్రపంచ ఈక్విటీ మార్కెట్లు ఇప్పటికే ఒత్తిడికి లోనవుతున్నాయని కియోసాకి పేర్కొన్నారు. ఇందుకు తోడు ఏఐ టెక్నాలజీ దెబ్బకు ఉద్యోగాల ఊచకోత కూడా ఇప్పటికే మొదలైందని, రాబోయే సంవత్సరాల్లో ఇది తారాస్థాయికి చేరుకునే అవకాశం ఉందని పలువురు విశ్లేషకులు హెచ్చరిస్తున్నారు. లక్షల్లో ఉద్యోగాలు హరించుకుపోతే.. రియల్ ఎస్టేట్ మార్కెట్ కూడా కుప్పకూలుతుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## సేంద్రీయ వ్యవసాయం నుండి సౌరశక్తి వరకు.. పతంజలి పర్యావరణాన్ని ఎలా కాపాడుతోంది?




పతంజలి ఆయుర్వేద్ సంస్థ సేంద్రీయ వ్యవసాయం, సౌరశక్తి, వ్యర్థాల నిర్వహణ ద్వారా పర్యావరణ పరిరక్షణకు చురుకుగా పనిచేస్తోందని పతంజలి ఆయుర్వేద్ పేర్కొంది. సేంద్రీయ ఎరువులను అభివృద్ధి చేయడం, సౌరశక్తిని ప్రోత్సహించడం, వ్యర్థాలను కంపోస్ట్ చేయడంలో కంపెనీ చురుకుగా పాల్గొంటుంది. పతంజలి ఆయుర్వేద్ తన పర్యావరణ కార్యక్రమాల ద్వారా పర్యావరణ పరిరక్షణకు గణనీయమైన కృషి చేస్తోందని పేర్కొంది. స్వామి రామ్‌దేవ్ నాయకత్వంలో కంపెనీ ఆయుర్వేద ఉత్పత్తులను ప్రోత్సహించడమే కాకుండా స్థిరమైన వ్యవసాయం, పునరుత్పాదక శక్తి, వ్యర్థాల నిర్వహణ వంటి రంగాలలో అనేక కొత్త చర్యలు తీసుకుందని పతంజలి పేర్కొంది. ఈ కార్యక్రమాలు పర్యావరణంపై సానుకూల ప్రభావాన్ని చూపడం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్ధారించడం లక్ష్యంగా పెట్టుకున్నాయి.

### సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం:

సేంద్రీయ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి పతంజలి కంపెనీ అనేక చర్యలు తీసుకుందని చెప్పారు. పతంజలి ఆర్గానిక్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ద్వారా కంపెనీ రసాయన ఎరువులపై ఆధారపడటాన్ని తగ్గించే సేంద్రీయ ఎరువులు, సేంద్రీయ పురుగుమందులను అభివృద్ధి చేసింది. ఈ ఉత్పత్తులు నేల సారాన్ని మెరుగుపరుస్తాయి. పంట నాణ్యతను పెంచుతాయి. ఎనిమిది రాష్ట్రాలలో 8,413 మంది రైతులకు శిక్షణ ఇచ్చింది. వారికి సేంద్రీయ వ్యవసాయాన్ని స్వీకరించడంలో సహాయపడింది. ఇది నేల, నీరు, వాయు కాలుష్యాన్ని తగ్గించింది. అలాగే జీవవైవిధ్యాన్ని కూడా ప్రోత్సహించింది.

### సౌరశక్తిలో కూడా పని చేయండి:

పతంజలి సౌరశక్తి రంగంలో కూడా చురుగ్గా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛమైన శక్తిని ప్రోత్సహించడం ద్వారా సౌరశక్తి, ఇన్వర్టర్లు, బ్యాటరీలు వంటి ఉత్పత్తులను తమ కంపెనీ మరింత సరసమైనదిగా చేసిందని పతంజలి పేర్కొంది. ప్రతి గ్రామం, పట్టణంలో 'పతంజలి ఎనర్జీ సెంటర్లను' స్థాపించడం ప్రత్యేక దృష్టి సారిస్తోంది. ఇది కార్బన్ ఉద్గారాలను తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ చొరవ పర్యావరణానికి ప్రయోజనం చేకూర్చడమే కాకుండా గ్రామీణ వర్గాలకు సరసమైన విద్యుత్తును కూడా అందిస్తుంది.

### వ్యర్థాల నిర్వహణలో ఆవిష్కరణలు:

పతంజలి విశ్వవిద్యాలయం పొడి వ్యర్థాలను కంపోస్ట్‌గా మార్చడం మరియు ఆవు పేడ నుండి యాగ పదార్థాలను తయారు చేయడం అనే ప్రత్యేకమైన వ్యర్థాల నిర్వహణ కార్యక్రమాన్ని ప్రారంభించిందని పతంజలి పేర్కొంది. ఇది పురాతన జ్ఞానం మరియు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క ప్రత్యేకమైన మిశ్రమం, ఇది వ్యర్థాలను తగ్గించడానికి మరియు స్థిరమైన పదార్థాలను సృష్టించడంలో సహాయపడుతుంది. ఈ చొరవ పర్యావరణాన్ని శుభ్రంగా ఉంచడమే కాకుండా సాంస్కృతిక విలువలను కూడా ప్రోత్సహిస్తుంది. నీటి సంరక్షణ, చెట్ల పెంపకం వంటి కార్యక్రమాలకు కూడా తమ కంపెనీ ప్రాధాన్యత ఇచ్చిందని పతంజలి తెలిపింది. నీటిని ఆదా చేసే సాంకేతికతలను కంపెనీ స్వీకరించి, పెద్ద ఎత్తున చెట్ల పెంపకం ప్రచారాలను ప్రారంభించింది. పర్యావరణ సమతుల్యతను కాపాడుకోవడానికి, వాతావరణ మార్పులను ఎదుర్కోవడానికి ఈ చర్యలు చాలా కీలకమైనవి.

## ఆదాయపు పన్ను శాఖలో ఈ 7 రకాల నోటీసుల గురించి మీకు తెలుసా?




ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత ప్రజలు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుకుంటారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ కారణాల వల్ల ఏడు రకాల నోటీసులను పంపవచ్చు. ఈ నోటీసులు వేర్వేరు..

ఆదాయపు పన్ను రిటర్న్ దాఖలు చేసిన తర్వాత ప్రజలు తరచుగా ఆదాయపు పన్ను శాఖ నుండి నోటీసులు అందుకుంటారు. ఆదాయపు పన్ను శాఖ వివిధ కారణాల వల్ల ఏడు రకాల నోటీసులను పంపవచ్చు. ఈ నోటీసులు వేర్వేరు విభాగాల కింద జారీ చేస్తుంటుంది. ప్రతి నోటీసుకు ప్రతిస్పందించడానికి నిర్దిష్ట గడువు ఉంటుంది. మీరు ఉద్యోగం చేస్తుంటే లేదా మొదటిసారి మీ %×=% దాఖలు చేస్తుంటే ఈ నోటీసులను అర్థం చేసుకోవడం మీకు చాలా ముఖ్యం. ఏడు రకాల ఆదాయపు పన్ను నోటీసుల గురించి తెలుసుకుందాం.

**1. సెక్షన్ 143(1) ప్రాసెసింగ్ తర్వాత నోటీసు:**

మీ విజయవంతంగా ప్రాసెస్ చేయబడిన తర్వాత ఈ నోటీసు జారీ చేస్తారు. ఇది మీ పన్ను లెక్కలు సరిగ్గా ఉన్నాయో లేదో మీకు తెలియజేస్తుంది. ఏవైనా అసమతుల్యతలను తనిఖీ చేస్తుంది. ఏవైనా లోపాలు కనిపిస్తే వాటిని సరిదిద్దమని మిమ్మల్ని అడుగుతారు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 30 రోజుల సమయం ఉంది.

**2. సెక్షన్ 139(9) లోపభూయిష్టంగా ఐటీఆర్ నోటీసు:**

మీ ఐటీఆర్ అసంపూర్ణ సమాచారంతో దాఖలు చేస్తే లేదా తప్పు ఫారమ్‌ను ఎంచుకుంటే ఈ నోటీసు జారీ చేస్తారు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 15 రోజుల సమయం ఉంది.

**3. సెక్షన్ 142(1) ఐటీఆర్ దాఖలు చేయనందుకు నోటీసు:**

మీకు పన్ను విధించదగిన ఆదాయం ఉండి. మీ ఐటీఆర్ దాఖలు చేయకపోతే మీకు ఈ నోటీసు అందవచ్చు. పన్ను విధించదగిన ఆదాయం ఉన్నప్పటికీ మీరు మీ రిటర్న్‌ను ఎందుకు దాఖలు చేయలేదని నోటీసు ద్వారా అడుగుతుంది. మీకు ప్రతిస్పందించడానికి 15 రోజుల సమయం ఉంటుంది.

**4. సెక్షన్ 143(2) ఐటీఆర్ పరిశీలనకు నోటీసు:**

ఆదాయపు పన్ను శాఖ మీ ఐటీఆర్‌ను పరిశీలించాలనుకుంటే ఈ నోటీసు పంపబడుతుంది. ఇది మీ క్లెయిమ్‌లు, తగ్గింపులు మరియు పత్రాలను అడగవచ్చు. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి దాదాపు 15 రోజుల సమయం పడుతుంది.

**5. సెక్షన్ 148 తప్పిపోయిన ఆదాయంపై నోటీసు:**

పన్ను చెల్లింపుదారుడి ఆదాయం తక్కువగా అంచనా వేయబడిందని లేదా అంచనా నుండి తప్పించుకున్నారని నమ్మడానికి అసెస్సింగ్ అధికారికి చెల్లుబాటు అయ్యే కారణాలు ఉంటే ఈ నోటీసు అందజేస్తుంది. మీరు అసలు అంచనాలో మీ ఆదాయం మొత్తాన్ని లేదా కొంత భాగాన్ని వెల్లడించకపోతే జారీ అవుతుంది. గతంలో దాఖలు చేసిన రిటర్నులలో లోపం ఉంటే జారీ చేస్తారు. ప్రతిస్పందించడానికి మీకు 30 రోజుల సమయం ఉంటుంది.

**6. సెక్షన్ 245 చెల్లించని పన్నుల వాపసు, సర్దుబాట్లు:**

మీ పన్ను వాపసు మీ మునుపటి పన్ను బకాయిలకు సర్దుబాటు చేయకపోతే ఈ నోటీసు పంపుతుంది. ఈ నోటీసుకు ప్రతిస్పందించడానికి మీకు 30 రోజులు కూడా ఉన్నాయి.

**7. సెక్షన్ 154 ఐటీఆర్‌లో లోపాల నోటీసు:**

ఐటీఆర్ ప్రాసెస్ చేసిన తర్వాత ఏదైనా లోపం గుర్తిస్తే సెక్షన్ 154 కింద నోటీసు పంపుతుంది. ఐటీఆర్ దాఖలు చేసిన నాలుగు సంవత్సరాలలోపు ఈ నోటీసు జారీ అవుతుంది.



## ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఇదే! ధరెంతో తెలిస్తే.. తాగకుండానే కిక్కు ఎక్కేస్తుంది!

మద్యం ధరలు పెరిగితే వినియోగదారులు ఆందోళన చెందుతారు, కానీ రూ. 35కే మద్యం లభించే చోటుందని తెలిస్తే ఆశ్చర్యపోతారు. ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం వియత్నాంలో దొరుకుతుంది. అక్కడ కేవలం 35 రూపాయలకే మద్యం పొందవచ్చు. ఉక్రెయిన్, జాంబియా వంటి దేశాల్లో కూడా తక్కువ ధరలకే మద్యం అందుబాటులో ఉంది. నిత్యం వినియోగించే వస్తువుల ధరలు పెరిగితే అవి వాడేవారు ఆందోళన చెందుతారు, ఎందుకిలా పెంచుతున్నారంటూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తారు. కానీ, ఒక్క మద్యం వినియోగదారులు మాత్రం పాపం ఎంత ధర పెరిగినా ఎలాంటి కంప్లైంట్ చేయరు. అయితే ప్రస్తుతం మద్యం ధరలు మరీ ఎక్కువగా ఉన్నాయి. గతంలో ఫుల్లు తాగే వారు.. అధిక ధరలతో ఇప్పుడు హాఫ్‌తోనే సరిపెట్టుకుంటున్నారు. లేదా గతంలో కాస్ట్లీ మద్యం తాగిన వారు ఇప్పుడు కాస్త తక్కువ రేటు మందు తాగుతున్నారు. అలాంటి వారందరికీ ఒక సూపర్ న్యూస్ ఏంటంటే.. ఒక చోట మద్యం కేవలం రూ. 35లకే లభిస్తుంది. ప్రపంచంలో అత్యంత చౌకైన మద్యం ఇదే. వియత్నాం దేశంలో ఈ చౌకైన మద్యం లభిస్తుంది. వియత్నాంలో ప్రపంచంలోనే అత్యంత చౌకైన మద్యం ఉంది, దీని ధర కేవలం 35 రూపాయలు. వియత్నాం తర్వాత అత్యంత చౌకైన ఆల్కహాల్ ఉక్రెయిన్‌లో లభిస్తుంది. ఉక్రెయిన్‌లో కేవలం 45 రూపాయలకే మద్యం దొరుకుతుంది. అదేవిధంగా ఆఫ్రికన్ దేశమైన జాంబియాలో కూడా చౌకైన ఆల్కహాల్ అందుబాటులో ఉంది, ఇక్కడ ఒక బాటిల్ ధర దాదాపు 75 రూపాయలు.

## కంటి పరీక్షలతో గుండె ఆరోగ్యాన్ని పసిగట్టొచ్చు..!



సాధారణ కంటి పరీక్ష సైతం ఓ వ్యక్తి గుండె ఆరోగ్యంపై కీలక సంకేతాలను ఇస్తుందని తేలింది. కెనడాలో నిర్వహించిన పరిశోధనలో శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. రెటీనాలోని చిన్న రక్తనాళాలను ప్రత్యేక స్కాన్‌లతో పరిశీలిస్తే, శరీర మొత్తం రక్తనాళ వ్యవస్థ పరిస్థితి, శరీరం ఎంత వేగంగా జీవ సంబంధమైన వృద్ధాప్యం స్థితిని అంచనా వేయవచ్చని తేల్చారు. ఈ పరిశోధన వివరాలు 'సైన్స్ అడ్వాన్సెస్' పత్రికలో వెల్లడయ్యాయి. మెక్‌మాస్టర్ యూనివర్సిటీకి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ మేరీ పిగెర్ వివరిస్తూ.. 'మన రక్తప్రసరణ వ్యవస్థను బయట నుంచి నేరుగా గమనించడానికి అవకాశం ఇచ్చే ఏకైక భాగం కంటి రెటీనా. అక్కడ కనిపించే నాళాల్లో మార్పులు, శరీరంలోని ఇతర సూక్ష్మ నాళాల పరిస్థితిని కూడా ప్రతిబింబిస్తాయి' అని తెలిపారు. అధ్యయనం కోసం 74,000 మందికి పైగా వ్యక్తుల రెటీనా చిత్రాలు, వారి జన్యు వివరాలు, రక్త నమూనాలు విశ్లేషించారు. రక్తనాళాల శాఖలు తక్కువగా, సూటిగా కనిపించే రెటీనా నిర్మాణం ఉన్నవారిలో గుండె జబ్బులు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉండటమే కాకుండా, వృద్ధాప్య ఛాయలు కూడా వేగంగా కనిపించినట్లు గుర్తించారు. ప్రస్తుతం గుండె సమస్యలు, స్ట్రోక్, డిమెన్షియా వంటి వయస్సుతో పెరిగే వ్యాధులను గుర్తించడానికి పలు పరీక్షలు అవసరం అవుతాయి. కానీ భవిష్యత్‌లో ఒక్క రెటీనా స్కాన్‌తోనే ఈ రిస్క్‌ను త్వరగా అంచనా వేసే అవకాశం ఉందని పరిశోధకులు భావిస్తున్నారు. అయితే దీన్ని వైద్యపరంగా పూర్తిగా ఉపయోగించే ముందు మరిన్ని పరిశోధనలు అవసరమని పరిశోధకులు చెబుతున్నారు. అలాగే, రక్తంలో ఉన్న బయోమార్కర్ల విశ్లేషణలో రెటీనా నాళాల్లో మార్పులకు కారణమవుతున్న రెండు ప్రధాన ప్రోటీన్లు కూడా గుర్తించారు. ఎంఎంపీ12 (%వీపీ%12), ఐజీజీ-ఎఫ్‌సీ రిసెప్టార్2బీ (%×స్త్ర+-ఖీఎ =వఎవజూ్శీతీ 2దీ%) అనే ఈ ప్రోటీన్లు వాపు, రక్తనాళాల వృద్ధాప్యాన్ని పెంచుతాయని తేలింది. ఈ సందర్భంగా అసోసియేట్ ప్రొఫెసర్ మేరీ పిగెర్ మాట్లాడుతూ.. ఈ సమాచారంతో రక్తనాళాల వృద్ధాప్యాన్ని తగ్గించే కొత్త ఔషధాల అభివృద్ధికి మార్గం సుగమమవుతుందని.. గుండె సంబంధిత వ్యాధుల భారాన్ని కూడా తగ్గించగలుగుతామన్నారు.

## గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ ఈ ఆహారాలను తీసుకోకూడదు.. లేదంటే బిడ్డ ఆరోగ్యానికి ప్రమాదం..



గర్భం దాల్చిన మహిళలు ఆహారం విషయంలో అనేక జాగ్రత్తలను పాటించాలన్న విషయం అందరికీ తెలిసిందే. వారు తీసుకునే ఆహారం విషయంలో జాగ్రత్తగా ఉండాలి. ఆ ఆహారం శిశువు ఎదుగుదలకు, పుట్టుక లోపాలు రాకుండా ఉండేందుకు సహాయం చేయాలి. అలాంటి ఆహారాన్నే గర్భిణీలు తీసుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో వారి ఆహారంపై వైద్యులు, పోషకాహార నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తుంటారు. అయితే గర్భిణీలు కొన్ని రకాల ఆహారాలను తీసుకోవడం పూర్తిగా మానేయాలి. లేదంటే శిశువు ఆరోగ్యంపై ప్రభావం పడుతుంది. పుట్టుక లోపాలు వచ్చే ప్రమాదం ఉంటుంది. గర్భిణీలు ఏ ఆహారం తీసుకోవాలనుకున్నా డాక్టర్ సలహా పాటిస్తే ఉత్తమం. లేదా పోషకాహార నిపుణులను సైతం సంప్రదించవచ్చు.

### రెడీ టు ఈట్ ఫుడ్స్..

గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ రెడీ టు ఈట్ ఫుడ్స్‌ను అసలు తినకూడదు. తింటే వారికి పుట్టబోయే పిల్లలకు అనేక అనారోగ్య సమస్యలు వస్తాయని వైద్యులు చెబుతున్నారు. రెడీ టు ఈట్ ఫుడ్ అంటే ప్యాక్‌లో ఉండే ఆహారాలకు కొద్దిగా నీళ్లు కలిపి లేదా వేడి చేసి లేదా నూనె కలిపి వండేవి అన్నమాట. అలాంటి ఆహారాలను కేవలం కొన్ని నిమిషాల్లోనే వండవచ్చు. అలాంటి ఆహారాలనే తినకూడదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇక గర్భిణీలు చేపలు, రొయ్యలను తినడం మానేయాలి. ఎందుకంటే అవి సీ ఫుడ్ జాబితాకు చెందుతాయి. ఆ ఆహారంలో పాదరసం అధికంగా ఉండే అవకాశం ఉంటుంది. అలాంటి ఆహారాలు శిశువు ఎదుగుదలపై ప్రభావం చూపిస్తాయి. కనుక వాటిని తినకపోవడమే మంచిది.

### పచ్చి కోడిగుడ్లు..

గర్భిణీలు ప్రాసెస్ చేయబడిన మాంసాహారాలను కూడా తినకూడదు. అలాంటి ఆహారాలను తప్పనిసరిగా తినాల్సి వస్తే కచ్చితంగా బాగా ఉడికించి తినాలి. కీమా రూపంలో తీసుకుంటే మేలు జరుగుతుంది. గర్భిణీలు ఎట్టి పరిస్థితిలోనూ కోడిగుడ్లను పచ్చిగా తినకూడదు. అలాంటి గుడ్లలో సాల్మొనెల్లా బ్యాక్టీరియా అధికంగా ఉంటుంది. ఇది తల్లికి, శిశువుకు ఇన్‌ఫెక్షన్లను కలిగించే ప్రమాదం ఉంటుంది. కనుక పచ్చి గుడ్లను తినకూడదు. బాగా ఉడకబెట్టిన గుడ్లను తింటే మేలు జరుగుతుంది. ఇవి అనేక పోషకాలను అందిస్తాయి. గర్భం దాల్చిన మహిళలు టీ, కాఫీలను అధికంగా తాగకూడదు. వీటిల్లో ఉండే కెఫీన్ ఆరోగ్యానికి హాని చేస్తుంది. గర్భస్థ శిశువు ఆరోగ్యంపై కెఫీన్ దుష్ప్రభావాన్ని చూపిస్తుంది. కనుక టీ, కాఫీలను అతిగా సేవించకూడదు.

### మొలకలు..

గర్భిణీలు మొలకెత్తిన గింజలను తినవచ్చు. కానీ నేరుగా తినకూడదు. మొలకల్లో సాల్మొనెల్లా బ్యాక్టీరియా ఉంటుంది. కనుక వాటిని శుభ్రంగా కడిగి పెనంపై కాస్త వేయించి తింటే మేలు జరుగుతుంది. మొలకలకు కాస్త నెయ్యి కలిపి తింటే ఇంకా ఎంతో ఉపయోగం ఉంటుంది. గర్భిణీలు పాలను తాగే విషయంలోనూ జాగ్రత్తలను పాటించాలి. పాలను బాగా మరిగించి తాగాల్సి ఉంటుంది. లేదంటే సరిగ్గా జీర్ణం కావు. పాలను తాగితే అందులో చక్కెర కలపకుండా తాగాలి. అవసరం అనుకుంటే డాక్టర్ సూచన మేరకు అందులో కాస్త తేనె కలిపి తాగవచ్చు. ఇక ప్యాకెట్లలో అమ్మే పండ్ల రసాలను సైతం గర్భిణీలు తాగకూడదు. వీటిల్లో ఉండే రసాయనాలు బిడ్డ ఆరోగ్యపై ప్రభావం చూపిస్తాయి. కనుక పండ్ల రసాలను సేవిస్తే ఇంట్లోనే సహజసిద్ధంగా తయారు చేసి తాగాలి. ప్యాకెట్లలో ఉండేవి తాగకూడదు. ఇక గర్భిణీలు మద్యాన్ని ఎట్టి పరిస్థితిలోనూ సేవించకూడదు. ఇది బిడ్డ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుంది. అలాగే కూరగాయలను బాగా కడిగి వండిన తరువాతే తినాలి. జంక్ ఫుడ్‌ను పూర్తిగా మానేయాలి. ఇలా ఆహారం విషయంలో గర్భిణీలు జాగ్రత్తలు పాటిస్తే బిడ్డ ఆరోగ్యంగా ఉంటుంది. పుట్టుక లోపాలు లేకుండా జన్మిస్తారు.

## అమెరికాలో పెరిగిన ధరలు.. సుంకాలు తొలగించిన ట్రంప్



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల పలు దేశాలపై సుంకాలు విధించి దారికి తెచ్చుకునే ప్రయత్నం చేశారు. కానీ ఆ ప్రయత్నాలు బెడిసికొట్టాయి. ట్రంప్ సుంకాల కారణంగా అమెరికాలో పలు వస్తువుల ధరలు పెరిగిపోయాయి. వినియోగదారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడంతో ఒత్తిడికి తలొగ్గిన ట్రంప్.. ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. ఈ మేరకు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌పై సంతకం చేశారు. ఇటీవల ఎన్నికల్లో ఎదురుదెబ్బ తగలడం కూడా ట్రంప్ దిగి రావడానికి ఒక కారణంగా చెప్పవచ్చు. ఎట్టకేలకు దిగొచ్చిన ట్రంప్. గొడ్డు మాంసం, కాఫీ, అరటి పండ్లు, నారింజ, పండ్ల రసం లాంటి పలు ఆహార ఉత్పత్తులపై సుంకాలను తొలగించారు. పలు దేశాలపై భారీగా సుంకాలు విధించినప్పటికీ ఆ ప్రభావం వినియోగదారులపై పడదని ఇంతకాలం ట్రంప్ చెబుతూ వచ్చారు. కానీ గొడ్డు మాంసం ధరలు రికార్డు స్థాయికి చేరుకోవడంతో వినియోగదారుల్లో ఆందోళన మొదలైంది. ఎన్నికల్లో తమ ప్రతాపం చూపించారు. అమెరికాకు బ్రెజిల్ నుంచి భారీగా గొడ్డు మాంసం ఎగుమతి అవుతుంది. బ్రెజిల్‌పై కూడా ట్రంప్ భారీ సుంకాలు విధించారు. దాంతో గొడ్డు మాంసం ధర భారీగా పెరిగిపోయింది. వినియోగదారుల నుంచి తీవ్ర నిరసన వ్యక్తం కావడంతో ట్రంప్ దిగొచ్చారు. గొడ్డు మాంసంతోపాటు పలు ఆహార ఉత్పత్తులు, ఎరువులపై సుంకాలను తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు.

# పత్తి రైతు మెడకు సీసీఐ కొత్త ఉరి



రైతును రాజును చేస్తామని, అన్నదాతల వల్లనే దేశం సుభిక్షంగా ఉందని మన దేశంలో పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు ఇస్తుంటారు. కానీ,వాస్తవికంగా రైతుల సంక్షేమం విషయానికి వచ్చేటప్పటికి పాలకులు మీనమేషాలు లెక్కపెడుతున్నారు. రైతులకు మేలు కలిగించే పథకాలను, ఆలోచనలను అమలు చేయడానికి ఏండ్లకేండ్లు కాలయాపన చేసే ప్రభుత్వాలు.. ఆంక్షలు, కొర్రీల విషయంలో మాత్రం క్షణకాలంపాటు కూడా ఆలోచించడం లేదు. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) పత్తి కొనుగోళ్లకు సంబంధించి ఇటీవల తీసుకువచ్చిన కొత్త నిబంధనలే అందుకు తాజా నిదర్శనం. పత్తి కొనుగోళ్ల విషయంలో నూతన నిబంధనలు తీసుకురావడానికి సీసీఐ చెప్పిన కారణం అత్యంత హాస్యాస్పదంగా, అసహ్యంగా నూ తోస్తున్నది. పత్తి కొనుగోళ్లలో జిన్నింగ్ మిల్లు లు అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్నాయని, వాటిని అరికట్టడానికే నూతన నియమాలు, నిబంధనలను తీసుకొచ్చినట్టు సీసీఐ చెప్తున్నది. తప్పొకరు చేస్తే శిక్ష మరొకరికి వేసినట్టుగా ఉన్నది సీసీఐ తీరు. మన దేశంలో పత్తి కొనుగోళ్లు, పత్తికి మద్దతు ధర కల్పించడం, ధరల స్థిరత్వం, పత్తి పరిశ్రమలను బలోపేతం చేయడం కోసం 1970లలో భారత ప్రభుత్వం సీసీఐని ఏర్పాటు చేసింది. రైతులకు మేలు చేయడానికే దీన్ని స్థాపించారని అందరూ భావిస్తారు. కానీ, వాస్తవానికి ఆ సంస్థ ఎన్నడూ రైతులకు లాభం చేకూర్చే పనికి నిజాయితీగా పూనుకోలేదు. తద్విరుద్ధంగా రైతులకు నష్టాలు చేసే ప్రతిపాదనలనే ఎక్కువసార్లు ప్రవేశపెట్టి రైతుల నడ్డి విరగ్గొడుతున్నది. ప్రభుత్వాలు తప్పించుకోవడానికి, తమపై నిందరాకుండా చూసుకోవడానికి ఏర్పాటు చేసుకున్న ఓ అధికార దళారి వ్యవస్థనే ఈ సంస్థ.

జూలైలో 2025-26 (అక్టోబర్ %-% సెప్టెంబర్) సీజన్ కోసం పత్తి పంటకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని ఇటీవల సీసీఐ ప్రకటించింది. వివిధ రకాలుగా పత్తి నాణ్యతను వర్గీకరించి మద్దతు ధరలను నిర్ణయించింది. దీంట్లో ప్రధానంగా మీడియం స్టాప్ కాటన్‌కు క్వింటాలుకు రూ.7,710, లాంగ్ స్టాప్ కాటన్‌కు రూ.8,110 మద్దతు ధరను ప్రకటించింది. అయితే, గతంలో ఒక ఎకరాకు 12 క్వింటాల కంటే ఎక్కువ పత్తిని కొనుగోలు చేయలేమని చెప్పిన సీసీఐ.. ఇప్పుడు తీరా మార్కెట్లకు పత్తి చేరుకుంటున్న సమయంలో ఏకంగా ఎకరాకు ఏడు క్వింటాళ్లకు మించి పత్తి కొనుగోలు చేయబోమని కొత్త నిబంధనను తీసుకువచ్చింది. ఇదేమిటని ప్రశ్నిస్తే.. జిన్నింగ్ మిల్లుల అవినీతి కథ చెప్తూ రైతుల మెడకు ఉరితాళ్లు పేనుతున్నది. అంతేకాదు, పత్తిలో 8 లేదా అంతకంటే తక్కువ శాతం తేమ ఉంటేనే మద్దతు ధర లభిస్తుందని అంటున్నది. లేదంటే తక్కువ ధర వస్తుందని సెలవిచ్చింది. ఈ నిబంధనలను సమర్థించుకోడానికి సీసీఐ కొత్త పాట పాడుతున్నది. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం.. రైతుల దగ్గర మిల్లర్లు తక్కువ ధరకు పత్తి కొని, సీసీఐకి ఎక్కువ ధరకు అమ్మి లాభాలు గడిస్తున్నాయని సాకులు చెప్తున్నది. సగటున ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే దిగుబడి వస్తుందని, అందుకే ఆ పరిమితి పెట్టామని అంటున్నది. నిజానికి ఒక ఎకరాకు సగటున 8-12 క్వింటాళ్ల పత్తి దిగుబడి వస్తుంది. కరువు ప్రభావిత లేదా అధిక వరద ప్రభావిత ప్రాంతాల్లో 6-8 క్వింటాళ్ల సగటు దిగుబడి వస్తుందనేది రైతులు, వ్యవసాయ నిపుణుల మాట. నిజానికి సీసీఐ చెప్పిందే నిజమనుకుంటే, నిన్నమొన్నటి వరకు ఎకరాకు 12 క్వింటాళ్ల వరకు పత్తి కొనుగోలు చేస్తామని ఎట్లా చెప్పింది? జిన్నింగ్ మిల్లులను కట్టడి చేయడానికి కాదు, రైతులను ముంచడానికే ఈ నిబంధనలు తెచ్చినట్టు తెలుస్తూనే ఉన్నది. జిన్నింగ్ మిల్లుల వద్ద అవినీతి, అక్రమాలు జరగకుండా పర్యవేక్షించడం సీసీఐకి పెద్ద కష్టమేమీ కాదు. ప్రభుత్వం తలుచుకుంటే రైతులు తమ ఉత్పత్తులను అమ్మిన ప్రతీచోట మద్దతు ధర పొందేలా ఓ వ్యవస్థను ఏర్పాటు చేయవచ్చు. జిన్నింగ్ మిల్లులు, దళారుల వల్ల అవినీతి, అక్రమాలు జరుగుతున్నాయనుకుంటే నేరుగా అవి కొనకుండా అడ్డుకోవాలి. గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను (ఐకేపీ) ఏర్పాటు చేసినట్టు పత్తి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలి. తద్వారా రైతులకు లాభం జరుగుతుంది. అవినీతి కూడా కట్టడవుతుంది. ఇవన్నీ చేయడం చేతకాక, రైతులకు మంచి చేయడం ఇష్టం లేక సీసీఐ ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నది. ఇంకొక కొత్త సమస్యను రైతుల మెడకు కట్టింది సీసీఐ. అది 'కపాస్ కిసాన్' యాప్. ఈ యాప్‌లో వివరాలు నమోదు చేసుకున్నవారే పత్తి అమ్ముకోగలరు. అది కూడా రైతులు ఏ రోజు అమ్ముకోవాలని ముందుగా చెప్తే, ఆ రోజే పత్తి కొంటారు. కానీ రైతు లు తమ వీలును బట్టి తీసుకుపోతే కొనరనే కొర్రీ రైతులకు ఏ విధంగా లాభదాయకమో సీసీఐ సమాధానం చెప్పాలి? అకాల వర్షాలతో నిండా రైతులను ముంచే వాతావరణం కలిగిన ఈ దేశంలో చిన్న, సన్నకారు రైతులు వ్యవసాయం చేయడమంటే సాహసమే కాదు, ప్రాణాలను పణంగా పెట్టడం కూడా. అటువంటిది రైతులు తాము అనుకున్న రోజు పత్తిని అమ్ముకునే అవకాశం కూడా లేకపోవ డం శోచనీయం. ఆ యాప్‌లో స్లాట్ బుక్ చేసుకున్న రోజునే పత్తి కొంటామని సీసీఐ అంటున్నది. ఒకవేళ స్లాట్ బుక్ చేసుకున్న రోజున హఠాత్తుగా వర్షం పడితే ఎటుపోవాలి? నూటికి 90 శాతం నిరక్షరాస్యులైన రైతులు యాప్ ద్వారానే తమ ఉత్పత్తులను అమ్మాలంటే ఎట్లా సాధ్యమవుతుంది?

అయితే, ఇందులో అత్యంత అన్యాయానికి గురవుతున్నది కౌలు రైతులే. వ్యవసాయదారుల్లో నూటికి 50 శాతం ఉన్న వీరిని ప్రభుత్వాలు గుర్తించడం లేదు. కౌలు రైతులు వారి పంటలను ఎట్లా అమ్ముకోవాలి? భూ యజమాని దయాదాక్షిణ్యాలపై ఆధారపడే వీరికి మద్దతు ధర కూడా అందట్లేదు. నకిలీ విత్తనాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. కల్తీ పురుగుమందుల వల్ల దిగుబడి రాక అప్పుల్లో కూరుకుపోతున్నా సదరు కంపెనీలపై చర్యలు తీసుకోవడం లేదు. మేలైన పత్తి విత్తనం గురించి రైతులకు అవగాహన కల్పించిన దాఖలాలు లేవు. ఎలాంటి విధానాలు అవలంబిస్తే అధిక దిగుబడి వస్తుందన్న శిక్షణ ఇవ్వడం లేదు. కానీ, తాము చెప్పిన ప్రమాణాలతో లేకుంటే పత్తి కొనుగోలు చెయ్యబోమని, మద్దతు ధరలు ఇవ్వబోమని నిబంధనలు మాత్రం తీసుకొస్తున్నది. దేశంలోని వాతావరణ పరిస్థితులు పాలకులకు పట్టవు. వాతావరణం వల్ల దెబ్బతిన్న పంటలు, రైతుల కష్టాలు వారికి కనపడవు. కానీ, మేలైన పతి కే మద్దతు ధర ఇస్తామంటారు. అసలు సీసీఐ ఉన్న ది రైతుల కోసమా లేకా దళారీల కోసమా, కార్పొరే ట్ శక్తుల కోసమా? సమాధానం చెప్పాలి. ఇటీవల తెలంగాణలో అకాల వర్షాల కారణంగా వేల ఎకరాల్లో పత్తి ఆగమైంది. ఇలాంటి పరిస్థితుల్లో 8 శాతం తేమ ఉంటేనే పత్తిని కొనుగోలు చేస్తామంటే ఎలా? ఇప్పుడు ఆ పత్తి రైతులంతా విధిలేక అగ్గువసగ్గువకు దళారీలకు అమ్ముకోక తప్పని పరిస్థితి కల్పించింది ఈ సీసీఐ కాదా? సీసీఐని ముందుపెట్టి పత్తి రైతులతో ప్రభుత్వాలు ఆడుతున్న నాటకమే ఇదంతా. పెద్ద పెద్ద కాటన్ పరిశ్రమలకు లాభాలు చేకూర్చేందుకు చేస్తున్న ఉపాయాలే ఇవి. కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా నిజానికి పత్తి పరిశ్రమను బలోపేతం చేయడానికే ఉద్దేశించినదైతే, అది ముందుగా బలోపేతం చేయాల్సింది పత్తి రైతులను. అందుకు నిత్యం నూతనంగా వస్తున్న మార్పులను రైతులకు వివరించాలి. వాతావరణ మార్పులను తట్టుకునే విత్తనాలు ఏవో ప్రచారం చేయాలి. ప్రకృతి ప్రకోపించినప్పుడు తేమ తదితర విషయాలను పక్కనపెట్టి కొనుగోళు చేయాలి. తద్వారా రైతు నష్టాలపాలు కాకుండా చూడాలి. రైతుకి స్థిరంగా మద్దతు ధర అందేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే పత్తి పరిశ్రమను బలోపేతం చేసినట్టు అవుతుంది.

ఇంత జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం ఏమీ ఎరుగనట్టు గమ్మునుండటం విషాదకరం. కార్పొరేట్ కంపెనీలకు నష్టాలు వచ్చాయని, కట్టలేని స్థితిలో ఉన్నాయని ఎంతో ఉదారంగా రూ.వేల కోట్ల రుణాలను రైటాఫ్ చేసే ప్రభుత్వం రైతుల కష్టాల గురించి ఇసుమంతైనా పట్టించుకోకపోవడం పక్షపాత ధోరణికి నిలువుటద్దం. దీన్నిబట్టి పాలకులు పనిచేస్తున్నది ఎవరికోసమో తేటతెల్లమవుతున్నది. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవ తీసుకుని పత్తి రైతుల మెడలపై పెట్టిన నూతన రూల్స్ కత్తిని తొలగించాలి. ఇందుకు సమాజం మొత్తం ఏకమై ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి. లేకుంటే తమ అనుయాయుల కోసం ప్రభుత్వాలు, ప్రభుత్వరంగ సంస్థలు తమ ఇష్టానుసారం ఇలాంటి నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటాయి. సామాన్యుల నెత్తి మీద మోయలేని భారం పడుతూనే ఉంటుంది. పేదలు పరోక్షంగా ధరాఘాతానికి బలవుతూనే ఉంటారు. (వ్యాసకర్త: ఉమ్మడి వరంగల్ జిల్లా జనరల్ సెక్రెటరీ, మానవ హక్కుల వేదిక)

# ఉద్యమ వేదిక.. చైతన్య దీపిక

1893 నుంచి 1945 మధ్య అర్ధ శతాబ్దానికి పైగా సికింద్రాబాద్‌లోని మహబూబ్ కాలేజ్ తెలంగాణ ప్రజల చైతన్య వేదికగా నిలిచింది. 1862లో ఏర్పాటైన ఈ హైస్కూల్/ కాలేజ్ ప్రాంగణంలోనే జాతీయ స్థాయి సంస్కరణవాదులు, ఉద్యమకారులు,




ఉద్యమ సంస్థల నాయకులు తమ కార్యకలాపాలను ప్రారంభించి, కొనసాగించారు. 1893 ఫిబ్రవరి 13న మహబూబ్ కాలేజీలో స్వామి వివేకానంద జరిపిన మహాసభ, చేసిన ప్రసంగం (మై మిషన్ టు ది వెస్ట్) ఇటు తెలంగాణలోనూ, అటు ఆయన జీవితంలోనూ చేసిన మొదటి చైతన్యపూరిత ప్రసంగం. అంతకుముందు చెన్నపట్నం (చెన్నై) నుంచి రైలులో వస్తూ దారి పొడువునా తెలుగు ప్రజలకు ఆయన దర్శనమిస్తూ వచ్చారు. 1893 ఫిబ్రవరి 9న సికింద్రాబాద్ రైల్వేస్టేషన్‌లో జంట నగరవాసులకు కనువిందు చేశారు. రైల్వేస్టేషన్లలో ఆయనకు సుమారు 500 మంది స్వాగతం పలకడం అప్పట్లో అపూర్వ సంఘటన. అలనాటి పురప్రసిద్ధులు రాజా శ్రీనివాసరావు బహదూర్, మహారాజు రంగనాథ బహదూర్, పండిత రతన్‌లాల్, నవాబ్ ఇమామ్‌సింగ్ బహదూర్ మొదలగువారు రైల్వే ప్లాట్‌ఫారం మీద స్వామికి ప్రణమిల్లారు. వివేకానందుడు బసచేసిన అతిథిగృహానికి జనప్రవాహం వెల్లువెత్తింది. ఫిబ్రవరి 17 వరకు సికింద్రాబాద్‌లో స్వామి ఉన్నారు. గోలకొండకు విచ్చేసి వివిధ ప్రాంతాలను ఆయన తిలకించారు. అప్పటి నిజాం మహబూబ్ అలీఖాన్ ప్రాసాదంలో రెండు గంటలు ప్రసంగించారు. హిందుత్వం భారత జాతీయ మౌలికత్వమని, సనాతన సత్యమని వివరించారు. ఆ తర్వాతనే అమెరికా (చికాగో)లో సర్వమత సమ్మేళనంలో వివేకానంద పాల్గొనడం, ఆయన ఉపన్యాసం విని పూర్తిగా వివశులైన అన్ని దేశాల నాయకులు తబ్బిబ్బులైపోయి దీర్ఘ కరతాళ ధ్వనులతో స్వామిజీకి జేజేలు పలికారట. భారత కోకిల, హైదరాబాద్ ముద్దుల కోడలు సరోజినీ నాయుడు విచ్చేసిన సందర్భంలో మహబూబ్ కాలేజీలో ఆమె ఉపన్యాస సభ జరిగింది. 1938లో అంతర్యుద్ధంలో గాయపడినవారికి సేవలందించడానికి బొంబాయి నుంచి చైనాకు వెళ్లిన డాక్టర్ కోట్నీస్ దురదృష్టవశాత్తు వాతావరణ ప్రతికూలతల కారణంగా ప్రాణాలు విడిచారు. 1942లో మహబూబ్ కాలేజీలోనే ఆయన సంస్మరణ సభ జరిగింది. చైనా ఉద్యమ నాయకుడు చాంగ్ కై షేక్ ప్రతినిధిగా మరో ముఖ్య నాయకుడొకరు ఇక్కడికి వచ్చి నివాళులర్పించారు. అంతేకాదు, భారత వైద్య బృందం అందించిన సేవలను కొనియాడారు. 1942 ఆగస్టులో 'క్విట్ ఇండియా' ఉద్యమాన్ని మహాత్మాగాంధీ ప్రారంభించారు. మహాత్ముడి పిలుపుతో ఆగస్టు 9న జంట నగరాల్లో సత్యాగ్రహాలు మొదలయ్యాయి. మొట్టమొదటి బృందంలో వట్టికోట ఆళ్వారుస్వామి, గోపిశెట్టి రాజేశ్వరరావు, నాగం బాబురావు, జంగయ్య, శ్రీకృష్ణ దూబే, కంకర్ల పెంటయ్య, బొలుసాని శ్రీధర్, సినిమా రాజయ్య, ముత్యాల వేంకటేశం సహా 142 మంది యువకులు ఇందులో పాల్గొని చిరునవ్వుతో జైలుకు వెళ్లారు. ఈ ఉద్యమంలో మహబూబ్ కాలేజీ విద్యార్థులు విజృంభించిన తీరును అందరూ ప్రశంసించారు. ప్రిన్సిపాల్ హనుమంతరావు పోలీసులను కాలేజీ ఆవరణలోకి అనుమతించలేదు. దాంతో విద్యార్థులు బయటికి రాగానే పోలీసులు కసితో చితకబాదారు. అవి రెండవ ప్రపంచయుద్ధం జరుగుతున్న రోజులు కావడంతో యుద్ధ విమానాల దాడి నుంచి రక్షణ కోసం రోడ్లపై గోతులను తవ్వారు. వాటిలో పడేసి విద్యార్థులను పోలీసులు హింసించారు. అయినా వెరవని విద్యార్థులు పోలీసులను గుంతల్లోకి నెట్టి వారిని పరాభవించారు. కొన్ని వారాలపాటు ఈ ఉద్యమం మహోధృతంగా నడిచింది. అయితే ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థుల నుంచి నాలుగు అణాల చొప్పున అపరాధ రుసుము వసూలు చేశారు. రుసుము చెల్లించని విద్యార్థులు బహిష్కరణకు గురయ్యారు. వారి తల్లిదండ్రులకు హెచ్చరికలు పంపించారు. ఈ విధంగా చాలామంది చదువుల్లో వెనకబడిపోయారు. ఎస్.ఆర్.వేంకటేశం, బాబురావు, ఎం.రామయ్య, వి.విశ్వనాథశాస్త్రి, జి.రాజేశ్వరరావు, పి.భాస్కరమూర్తి, సోమ వేంకటేశం, ఎస్.బాలరాం మున్నగువారు ఉద్యమం నడిపినవారిలో ప్రముఖులు. ఈ ఉద్యమాల పర్యవసానంగా 1943లో సికింద్రాబాద్ విద్యార్థి సం ఘం ఏర్పడింది. 1943లో మహబూబ్ కాలేజీలో కోలాహలంగా జరిగిన ఆంధ్ర సారస్వత మహాసభలలో 'నాజర్' చెప్పిన బుర్రకథలు జనాలను ఉర్రూతలూగించాయి. కామ్రేడ్ వట్టికొండ నాగేశ్వరరావు బృందం కూడా కందుకూరి వీరేశలింగం జీవిత చరిత్రను బుర్రకథగా చెప్పింది. హిందూ కాలేజీ అధ్యాపకులు, ప్రముఖ గ్రాంథిక భాషావాది జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి ప్రధానోపన్యాసం చేశారు. ఈ సాహిత్య మహాసభలలో ఆటవెలది దత్తాత్రేయశర్మ పంతులు ప్రోత్సాహంతో పాల్గొన్న విద్యార్థులు క్రమంగా బస్తీల్లో యువజన సంఘాలు నెలకొల్పి, అనేక సామాజిక సేవా కార్యకలాపాలు చేపట్టారు. పర్యవసానంగా జంట నగరాల్లో పలు యువజన సంఘాలు, వ్యాయామశాలలు, గ్రంథాలయాలు, భజన మండళ్లు వెలిశాయి. నాటి హైదరాబాద్ రాష్ట్ర విముక్తి ఉద్యమంలో పాలుపంచుకున్నాయి. ఆఫ్రికా ఖండంలో స్వాతంత్ర్య పోరాటం చేస్తున్న కెన్యా నాయకులు 1945లో మహబూబ్ కాలేజీలో జరిగిన సంఘీభావ సభలో పాల్గొన్నారు. ఆఫ్రికాను పాలిస్తున్న యూరోపియన్ ప్రభుత్వాలు ప్రజలను ఏ విధంగా హింసిస్తున్నాయో, లైంగికదాడులకు పాల్పడుతున్నాయో, అవమానాలకు గురిచేస్తున్నయో, ఆ దౌర్జన్యాల పట్ల అక్కడి ప్రజలు తిరగబడి ఏ విధంగా పోరాటం చేశారో ఆయన వివరించారు. అంతేకాదు, తాము కూడా మహాత్మాగాంధీని ఆదర్శంగా భావించి ఆయన సిద్ధాంతాల ప్రకారమే స్వాతంత్ర్య సమరం సాగిస్తున్నట్లు చెప్పారు. ఇలా మహబూబ్ కాలేజీ ఎన్నో సంస్కరణలు, చైతన్యాలు, సాహిత్య కార్యక్రమాలు, జాతీయ, అంతర్జాతీయ స్పృహలు, ఉద్యమ కార్యక్రమాల ఆరంభ వికాసాలకు వేదికైందని 'అలనాటి సికింద్రాబాద్ నగర జీవనం ఉద్యమాల చరిత్ర' వేదాంతం విశ్వనాథశాస్త్రి తెలిపారు.

# యెమెన్‌కు చెందిన హౌతీ తిరుగుబాటుదారుల దాడి దక్షిణ ఎర్ర సముద్రంలో ఓడను లక్ష్యంగా చేసుకున్నట్లు అధికారులు తెలిపారు

### హౌతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలో ఓడను లక్ష్యంగా చేసుకున్నారు, ఇజ్రాయెల్-హమాస్ వివాదంపై ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి, ప్రపంచ వాణిజ్య మార్గాలకు అంతరాయం కలిగింది



ప్రచురించబడింది - ఆగష్టు 13, 2024 08:41 - దుబాయ్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ "హౌతీ ఆధీనంలో ఉన్న ఓడరేవు నగరమైన హెుడెయిడాకు దక్షిణాన 115 కిమీ (70 మైళ్ళు) దూరంలో ఈ దాడి జరిగింది" అని యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. ఫైల్"హౌతీ ఆధీనంలో ఉన్న ఓడరేవు నగరమైన హెుడెయిడాకు దక్షిణాన 115 కిమీ (70 మైళ్ళు) దూరంలో ఈ దాడి జరిగింది" అని యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. ఫైల్ ఎ ఫోటో క్రెడిట్:యెమెన్‌లోని హౌతీ తిరుగుబాటుదారులు మంగళవారం తెల్లవారుజామున (ఆగస్టు 13, 2024) ఎర్ర సముద్రం యొక్క దక్షిణ ప్రాంతాలలో ఓడను లక్ష్యంగా చేసుకున్నారని అనుమానిస్తున్న దాడి, ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై వారి దాడుల ప్రచారంలో తాజాది అని అధికారులు తెలిపారు.యెమెన్ యొక్క ప్రధాన స్పాన్సర్, ఇరాన్, జూలై చివరలో హమాస్ అధికారి ఇస్మాయిల్ హనియెహ్ హత్యపై ఇజ్రాయెల్‌పై ప్రతీకార దాడిని అంచనా వేస్తున్నందున ఈ దాడి జరిగింది, ఇది మిడాస్ట్ అంతటా విస్తృత ప్రాంతీయ యుద్ధం జరుగుతుందనే భయాలను పునరుద్ధరించింది.హౌతీ దాడులు ఇప్పటికే ఆసియా, యూరప్ మరియు మధ్యప్రాచ్య దేశాల మధ్య వాణిజ్యానికి కీలకమైన సముద్ర మార్గం గుండా ప్రవహించే 1 ట్రిలియన్ వస్తువులకు అంతరాయం కలిగించాయి, అదే సమయంలో రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత %ఖా% నావికాదళం చూసిన అత్యంత తీవ్రమైన పోరాటానికి దారితీసింది.

గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో సింగపూర్ జెండాతో కూడిన నౌకపై హౌతీలు దాడి చేశారు"హౌతీ ఆధీనంలోని ఓడరేవు నగరమైన హెుడెయిడాకు దక్షిణాన 115 కిమీ (70 మైళ్ళు) దూరంలో ఈ దాడి జరిగింది" అని బ్రిటిష్ మిలిటరీ యొక్క యునైటెడ్ కింగ్‌డమ్ మారిటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ తెలిపింది. ఈ దాడిలో ఓడ సమీపంలో పేలుడు పదార్థం పేలింది, అయితే "ఓడ మరియు సిబ్బంది సురక్షితంగా ఉన్నట్లు నివేదించబడింది" అని తెలిపింది.ప్రైవేట్ సెక్యూరిటీ సంస్థ అంబ్రే కూడా దాడిని నివేదించింది, ఓడ "రెండు 'దగ్గరగా' పేలుళ్లు చూసింది."హౌతీలు దాడిని వెంటనే క్లెయిమ్ చేయనప్పటికీ, వారి దాడులను గుర్తించడానికి కొన్నిసార్లు గంటలు లేదా రోజులు పట్టవచ్చు. వారు స్పష్టంగా జరగలేదని ఇతరులను కూడా క్లెయిమ్ చేసారు.గత అక్టోబర్‌లో గాజాలో యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి నలుగురు నావికులను హతమార్చిన ప్రచారంలో హౌతీలు క్షిపణులు మరియు డ్రోన్‌లతో 70 కంటే ఎక్కువ నౌకలను లక్ష్యంగా చేసుకున్నారు. అప్పటి నుండి వారు ఒక నౌకను స్వాధీనం చేసుకున్నారు మరియు రెండు మునిగిపోయారు. ఇతర క్షిపణులు మరియు డ్రోన్‌లు ఎర్ర సముద్రంలో %ఖ.వా%. నేతృత్వంలోని సంకీర్ణంచే అడ్డగించబడ్డాయి లేదా వారి లక్ష్యాలను చేరుకోవడానికి ముందు స్ప్లాష్ చేయబడ్డాయి. దాడులకు ప్రతిస్పందనగా యెమెన్‌లోని అనేక హౌతీల లక్ష్యాలను తాకినట్లు ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది తిరుగుబాటుదారులు తమ దాడులు ఇజ్రాయెల్, యునైటెడ్ స్టేట్స్ లేదా.తో అనుసంధానించబడిన నౌకలను లక్ష్యంగా చేసుకున్నారని వారు చెప్పే ప్రచారంలో భాగంగా యుద్ధాన్ని బలవంతంగా ముగించాలని కోరుతున్నారు. అయితే, దాడి చేయబడిన అనేక నౌకలు ఇరాన్‌కు వెళ్లే కొన్ని వాటితో సహా సంఘర్షణకు తక్కువ లేదా ఎటువంటి సంబంధాన్ని కలిగి లేవు.హౌతీలు ఇజ్రాయెల్ వైపు డ్రోన్లు మరియు క్షిపణులను ప్రయోగించారు, ఇందులో జూలై 19, 2024న జరిగిన దాడిలో టెల్ అవీవ్‌లో ఒకరు మరణించారు మరియు 10 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ మరుసటి రోజు హౌతీల ఆధీనంలో ఉన్న ఓడరేవు నగరం హెుడెయిడాపై వైమానిక దాడులతో ప్రతిస్పందించింది, ఇది ఇంధన డిపోలు మరియు ఎలక్ట్రికల్ స్టేషన్లను తాకింది, అనేక మంది ప్రజలను చంపి, గాయపరిచింది, తిరుగుబాటుదారులు చెప్పారు.సమ్మెల తర్వాత, హౌతీలు గల్ఫ్ ఆఫ్ ఏడెన్ గుండా ప్రయాణిస్తున్న లైబీరియన్ జెండాతో కూడిన కంటైనర్ షిప్‌ను ఢీకొట్టడంతో ఆగష్టు 3, 2024 వరకు తమ దాడులను నిలిపివేశారు. లైబీరియన్ జెండాతో కూడిన ఆయిల్ ట్యాంకర్ ఆగస్ట్ 8, 2024 నుండి చాలా తీవ్రమైన దాడులకు గురైంది, బహుశా తిరుగుబాటుదారులు దీనిని నిర్వహించవచ్చు.హనీయాపై ప్రతీకారం తీర్చుకుంటామని ఇరాన్ బెదిరిస్తున్నందున, యుఎస్ మిలిటరీ యుఎస్ఎస్ అబ్రహం లింకన్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్‌ను ఆ ప్రాంతానికి మరింత త్వరగా ప్రయాణించమని చెప్పింది.జార్జియా-గైడెడ్ క్షిపణి జలాంతర్గామిని మధ్యప్రాచ్యంలోకి అమెరికా ఆదేశించింది, థియోడర్ రూజ్‌వెల్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ స్ట్రైక్ గ్రూప్ గల్ఫ్ ఆఫ్ ఒమన్‌లో ఉంది. అదనపు-22 యుద్ధ విమానాలు ఈ ప్రాంతంలోకి వెళ్లాయి, అయితే వాస్ప్, -35 ఫైటర్ జెట్‌లను మోసుకెళ్లే పెద్ద ఉభయచర దాడి నౌక మధ్యధరా సముద్రంలో ఉంది.

# రష్యా 'కేవలం శాంతి'కి అంగీకరిస్తే ఉక్రెయిన్ చొరబాటును నిలిపివేస్తుంది

### రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రష్యా గడ్డపై విదేశీ సైన్యం చేసిన అతిపెద్ద దాడిలో ఉక్రేనియన్ దళాలు గత మంగళవారం రష్యాలోని కుర్స్క్ ప్రాంతంలోకి ప్రవేశించాయి.

ఉక్రెయిన్‌పై రష్యా దాడి మధ్య ఆగస్టు 13, 2024న రష్యా సరిహద్దుకు సమీపంలో ఉన్న సుమీ ప్రాంతంలో ఉక్రేనియన్ సైనికులు సాయుధ సైనిక వాహనాన్ని నడుపుతున్నారు. ఉక్రెయిన్ ఆగష్టు 6, 2024న రష్యా సరిహద్దు ప్రాంతమైన కుర్స్క్‌లో ఆశ్చర్యకరమైన దాడిని ప్రారంభించింది, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రష్యా గడ్డపై అత్యంత ముఖ్యమైన సరిహద్దు దాడిలో రెండు డజనుకు పైగా పట్టణాలు మరియు గ్రామాలను స్వాధీనం చేసుకుంది.ఉక్రెయిన్‌పై రష్యా దాడి మధ్య ఆగస్టు 13, 2024న రష్యా సరిహద్దుకు సమీపంలో ఉన్న సుమీ ప్రాంతంలో ఉక్రేనియన్ సైనికులు సాయుధ సైనిక వాహనాన్ని నడుపుతున్నారు. ఉక్రెయిన్ ఆగష్టు 6, 2024న రష్యా సరిహద్దు ప్రాంతమైన కుర్స్క్‌లో ఆశ్చర్యకరమైన దాడిని ప్రారంభించింది, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రష్యా గడ్డపై అత్యంత ముఖ్యమైన సరిహద్దు దాడిలో రెండు డజనుకు పైగా పట్టణాలు మరియు గ్రామాలను స్వాధీనం చేసుకుంది. ఎ ఫోటో క్రెడిట్:ఉక్రెయిన్ బుధవారం (ఆగస్టు 14, 2024), రష్యన్ భూభాగంలో తన ఆశ్చర్యకరమైన దాడిని నొక్కింది మరియు పొరుగు సరిహద్దు ప్రాంతమైన బెల్గోరోడ్‌పై బాంబు దాడి చేసింది, అక్కడ గవర్నర్ అత్యవసర పరిస్థితిని ప్రకటించారు.అయితే, ఉక్రెయిన్ తాము స్వాధీనం చేసుకున్న రష్యన్ భూభాగాన్ని పట్టుకోబోమని చెప్పింది మరియు మాస్కో "కేవలం శాంతి"ని అంగీకరిస్తే దాడులను ఆపడానికి ప్రతిపాదించింది.ఉక్రేనియన్ దళాలు గత మంగళవారం కుర్స్క్ ప్రాంతంలోకి ప్రవేశించాయి మరియు రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత రష్యన్ గడ్డపై విదేశీ సైన్యం చేసిన అతిపెద్ద దాడిలో డజన్ల కొద్దీ స్థావరాలను తీసుకున్నాయి.ప్రెసిడెంట్ వోలోడిమిర్ జెలెన్స్కీ మంగళవారం (ఆగస్టు 13, 2024) సాయంత్రం తన మిలిటరీ చీఫ్ ఒలెక్సాండర్ సిర్స్కీతో వీడియో కాల్ ఫుటేజీని పోస్ట్ చేశారు, "ఈ రోజు నాటికి, మా దళాలు కొన్ని ప్రాంతాలలో ఒకటి నుండి మూడు కిలోమీటర్లు ముందుకు సాగాయి" అని చెప్పారు.చివరి రోజులో, "40 చదరపు కిలోమీటర్ల భూభాగంపై నియంత్రణ తీసుకోబడింది" మరియు "74 స్థావరాలు మా నియంత్రణలో ఉన్నాయి" అని సిర్స్కీ జోడించారు.

**నిరంతర క్రూరత్వం:** రష్యా మరియు ఉక్రెయిన్ యుద్ధంపై పొరుగున ఉన్న బెల్గోరోడ్ అధిపతి బుధవారం అత్యవసర పరిస్థితిని ప్రకటించారు, ఉక్రేనియన్ బాంబు దాడిలో రష్యా సరిహద్దు ప్రాంతంలో పరిస్థితి "అత్యంత కష్టం" అని చెప్పారు."ఉక్రేనియన్ సాయుధ దళాల నుండి షెల్లింగ్ కారణంగా మా బెల్గోరోడ్ ప్రాంతంలో పరిస్థితి చాలా కష్టంగా మరియు ఉద్రిక్తంగా ఉంది. ఇళ్లు ధ్వంసమయ్యాయి, పౌరులు మరణించారు మరియు గాయపడ్డారు, "గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ టెలిగ్రామ్‌లో అన్నారు.ఉక్రెయిన్‌లోని ఖార్కివ్ ప్రాంతానికి సరిహద్దుగా ఉన్న బెల్గోరోడ్ కూడా డ్రోన్ దాడికి గురైందని ఆయన చెప్పారు.ఉక్రేనియన్ పురోగతి యొక్క ఒక వారం తరువాత, సిర్స్కీ సోమవారం తన దళాలు రష్యా భూభాగంలో 1,000 చదరపు కిలోమీటర్లు (386 చదరపు మైళ్ళు) నియంత్రిస్తున్నాయని చెప్పాడు.కుర్స్క్ ప్రాంతీయ గవర్నర్ అలెక్సీ స్మిర్నోవ్ సోమవారం మాట్లాడుతూ 28 స్థావరాలను స్వాధీనం చేసుకున్నామని మరియు ఉక్రేనియన్ దళాలు కనీసం 12 కిలోమీటర్ల లోతులో చొచ్చుకుపోయాయని చెప్పారు.ఇన్స్టిట్యూట్ ఫర్ ది స్టడీ ఆఫ్ వార్ అందించిన డేటా యొక్క విశ్లేషణ సోమవారం నాటికి రష్యా భూభాగంలో కనీసం 800 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఉక్రేనియన్ దళాలు పురోగమించాయని సూచించింది.జో బిడెన్ మంగళవారం మాట్లాడుతూ, చొరబాటు రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌కు "నిజమైన గందరగోళాన్ని" ఇస్తోందని, కైవ్ యొక్క ఆకస్మిక దాడిపై నాయకుడు చేసిన మొదటి వ్యాఖ్యలలో తెలిపారు.రష్యా యొక్క రక్షణ మంత్రిత్వ శాఖ మంగళవారం తన దళాలు ఉక్రేనియన్ దాడులను "వికర్షించడాన్ని కొనసాగిస్తున్నాయి" మరియు "సాయుధ వాహనాల్లోని మొబైల్ సమూహాలు" ద్వారా "విఫలమైన" దాడులను కలిగి ఉన్నాయి.విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి జార్జియ్ టైఖీ మాట్లాడుతూ, కైవ్ రష్యా భూభాగాన్ని "ఆధీనంలోకి తీసుకోవడానికి" ఆసక్తి చూపడం లేదని మరియు ఉక్రెయిన్ చర్యలను "పూర్తిగా చట్టబద్ధమైనది" అని సమర్థించారు."న్యాయమైన శాంతిని పునరుద్ధరించడానికి రష్యా ఎంత త్వరగా అంగీకరిస్తే... రష్యాలో ఉక్రెయిన్ రక్షణ దళాల దాడులు అంత త్వరగా ఆగిపోతాయి" అని



ఆయన విలేకరులతో అన్నారు.కుర్స్క్ ప్రాంతంలోని సరిహద్దు ప్రాంతాలలో 120,000 కంటే ఎక్కువ మంది రష్యన్లు తమ ఇళ్లను వదిలి పారిపోయారు."శత్రుత్వాల తీవ్రత" మరియు "విధ్వంసక" కార్యకలాపాల కారణంగా సరిహద్దు వెంబడి ఉన్న సుమీ ప్రాంతంలో కదలికలపై ఆంక్షలు విధిస్తున్నట్లు ఉక్రెయిన్ తెలిపింది.ఫిబ్రవరి 2022లో తన దండయాత్రను ప్రారంభించినప్పటి నుండి, రష్యా దక్షిణ మరియు తూర్పు ఉక్రెయిన్‌లోని భూభాగాన్ని స్వాధీనం చేసుకుంది మరియు ఉక్రేనియన్ నగరాలను క్షిపణి మరియు డ్రోన్ బ్యారేజీలకు గురిచేసింది.

**అంతులేని యుద్ధం:** రష్యా-ఉక్రెయిన్ యుద్ధంపై కళ్లకు గంతలు కట్టుకున్న 2022లో రష్యా బలగాలను వెనక్కి నెట్టడంలో కొన్ని ముందస్తు విజయాల తర్వాత ఉక్రెయిన్ తనంతట తానుగా మనుషులను మరియు తుపాకీని అధిగమించిందని గుర్తించింది. కుర్స్క్ ప్రాంతంలోకి ప్రస్తుత దాడి, రష్యాను పట్టి పీడించడం, దండయాత్ర తర్వాత అతిపెద్ద సరిహద్దు చర్య.కుర్స్క్‌లోకి సరిహద్దు దాటుతున్న ఉక్రెయిన్ వైపు, %గాఫీ% విలేఖరులు కూల్చివేయబడిన కాంక్రీట్ కోటలు మరియు భద్రతా మరియు కస్టమ్స్ భవనాల అవశేషాలను చూశారు, ఇది ఆ ప్రాంతం గుండా సాగిన పోరాట తీవ్రతను వెల్లడిస్తుంది.రహదారిపై, దాదాపు 10 మంది కళ్లకు గంతలు కట్టుకుని, రష్యన్ సైనిక అలసటలో బంధించబడిన పురుషులు సుమీ నగరం వైపు సరిహద్దు దాటడానికి దూరంగా సైనిక వాహనంలో నడుపుతున్నారు."వారు సరిహద్దును రక్షించలేదు," ఉక్రేనియన్ సేవకుడు దాడిలో పాల్గొని గుర్తించాడు

# ఫ్లాష్‌పాయింట్ మసీదు కాంపౌండ్ వద్ద ప్రార్ధనలో ఇజ్రాయెల్‌లను నడిపిస్తున్న కుడి-కుడి మంత్రి

### జోర్డాన్ యొక్క విదేశాంగ మంత్రిత్వ శాఖ మసీదు యొక్క "తుఫాను" ను ఖండించింది, ఇది "అంతర్జాతీయ చట్టాల యొక్క స్పష్టమైన ఉల్లంఘన" అని పేర్కొంది.

ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటమార్ బెన్-గ్విర్ ఆగస్ట్ 13, 2024న అల్-అక్సా కాంపౌండ్‌ని సందర్శించారు, ఈ స్క్రీన్‌గ్రాబ్ హ్యాండ్‌అవుట్ వీడియో నుండి పొందబడింది.ఇజ్రాయెల్ జాతీయ భద్రతా మంత్రి ఇటమార్ బెన్-గ్విర్ ఆగస్ట్ 13, 2024న అల్-అక్సా కాంపౌండ్‌ని సందర్శించారు, ఈ స్క్రీన్‌గ్రాబ్ హ్యాండ్‌అవుట్ వీడియో నుండి పొందబడింది. ఎ ఫోటో క్రెడిట్: రాయిటర్స్‌కుడి-కుడి జాతీయ భద్రతా మంత్రి ఇటమార్ బెన్ జివిర్ మంగళవారం నాడు వందలాది మంది ఇజ్రాయెల్‌లను తూర్పు జెరూసలేంలోని అల్-అక్సా మసీదు కాంపౌండ్‌లోకి నడిపించారు మరియు యూదుల సెలవుదినాన్ని సూచిస్తూ ప్రార్థనలు చేశారని వర్గాలు తెలిపాయి.మసీదు ప్రాంగణంలో యూదుల ప్రార్థనపై ఇజ్రాయెల్ ప్రభుత్వం దీర్ఘకాలంగా విధించిన నిషేధాన్ని తరచుగా ధిక్కరించిన %వీతీ%. బెన్ జివిర్, తన పర్యటన సందర్భంగా చిత్రీకరించిన వీడియోలో గాజాలో "హమాస్‌ను ఓడించేందుకు" ప్రతిజ్ఞ చేశాడు.ఈ సమ్మేళనం ఇస్లాం యొక్క మూడవ పవిత్ర ప్రదేశం మరియు పాలస్తీనా జాతీయ గుర్తింపుకు చిహ్నంగా ఉంది, అయితే ఇది జుడాయిజం యొక్క అత్యంత పవిత్రమైన ప్రదేశం, ఇది 70 %గాణ%లో రోమన్లు ????ధ్వంసం చేసిన పురాతన దేవాలయం యొక్క ప్రదేశంగా గౌరవించబడుతుంది.యూదులు మరియు ఇతర ముస్లిమేతరులు ఇజ్రాయెల్‌తో అనుబంధించబడిన తూర్పు జెరూసలేంలోని మసీదు సమ్మేళనాన్ని నిర్దిష్ట గంటలలో సందర్శించడానికి అనుమతించబడినప్పటికీ, వారు ప్రార్థన చేయడానికి లేదా మతపరమైన చిహ్నాలను ప్రదర్శించడానికి అనుమతించబడరు.ఇటీవలి సంవత్సరాలలో, మిస్టర్ బెన్ జివిర్ వంటి కరడుగట్టిన మతపరమైన జాతీయవాదులచే ఆంక్షలు ఎక్కువగా ఉల్లంఘించబడ్డాయి, కొన్నిసార్లు పాలస్తీనియన్ల నుండి హింసాత్మక ప్రతిచర్యలను ప్రేరేపించాయి.మంగళవారం ఉదయం, మిస్టర్ బెన్ జివిర్ మరియు దాదాపు 2,250 మంది ఇతర



ఇజ్రాయెల్‌లు గుంపులు గుంపులుగా సమ్మేళనం గుండా నడిచారు, ఇజ్రాయెల్ పోలీసుల రక్షణలో యూదు కీర్తనలు ఆలపించారు, సైట్ సంరక్షకుడైన జోర్డాన్ సంస్థ వక్ఫ్ అధికారికి తెలిపారు. ."మంత్రి బెన్ జివిర్, మసీదులో యథాతథ స్థితిని కొనసాగించడానికి బదులుగా జుడాయిసేషన్ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు మరియు అల్-అక్సా మసీదులో పరిస్థితిని మార్చడానికి ప్రయత్నిస్తున్నారు," అని అధికారి అజ్ఞాత షరతుపై చెప్పారు, ఎందుకంటే ఈ సమస్యపై మాట్లాడటానికి అతనికి అధికారం లేదు. .ఇజ్రాయెల్ పోలీసులు కూడా మసీదులోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తున్న ముస్లిం ఆరాధకులపై "ఆంక్షలు" విధించారు, అతను చెప్పాడు. ఇజ్రాయెల్ ముప్పును నిలువరించడానికి పాశ్చాత్య పిలుపులను ఇరాన్ తిరస్కరించింది

**'పచ్చ ఉల్లంఘన'**

జోర్డాన్ విదేశాంగ మంత్రిత్వ శాఖ మసీదుపై "తుఫాను"ను ఖండించింది, ఇది "అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడం" అని పేర్కొంది."జెరూసలేం మరియు దాని పవిత్రతలలో చారిత్రక మరియు చట్టపరమైన స్థితి యొక్క నిరంతర ఉల్లంఘనలకు ఈ ఉల్లంఘనలను ఖండించే స్పష్టమైన మరియు దృఢమైన అంతర్జాతీయ స్థానం అవసరం" అని మంత్రిత్వ శాఖ ప్రతినిధి సుఫ్యాన్ అల్-ఖుదా ఒక ప్రకటనలో తెలిపారు.సోషల్ మీడియా నెట్‌వర్క్‌లలో పోస్ట్ చేయబడిన చిత్రాలు సమ్మేళనం లోపల బెన్ జివిర్‌ను చూపించాయి,జోర్డాన్ యొక్క విదేశాంగ మంత్రిత్వ శాఖ మసీదు యొక్క "తుఫాను" ను ఖండించింది, ఇది "అంతర్జాతీయ చట్టాల యొక్క స్పష్టమైన ఉల్లంఘన" అని పేర్కొంది.అయితే అనేక మంది ఇజ్రాయెల్‌లు తాల్ముడిక్ ఆచారాలు చేస్తూ నేలపై పడుకున్నారు.బెన్ జివిర్ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్ ఒక వీడియో ప్రకటనను విడు దల చేశాడు, దీనిని అతను స్వయంగా సమ్మేళనం లోపల చిత్రీకరి ంచాడు, గాజాలో యుద్ధంలో ఏదైనా సంధికి తన వ్యతిరేకతను పునరుద్ధరించాడు."మేము ఈ యుద్ధంలో గెలవాలి. మనం తప్పక గెలవాలి మరియు దోహా లేదా కైరోలో చర్చలకు వెళ్లకూడదు," అని అతను చెప్పాడు, గురువారం నాడు తిరిగి ప్రారంభం కానున్న గాజా కోసం సంధి మరియు బందీల విడుదల ఒప్పందం కోసం."మంత్రి బెన్ జివిర్, మసీదులో యథాతథ స్థితిని కొనసాగించడానికి బదులుగా జుడాయిసేషన్ ఆపరేషన్‌ను పర్యవేక్షిస్తున్నారు మరియు అల్-అక్సా మసీదులో పరిస్థితిని మార్చడానికి ప్రయత్నిస్తున్నారు," అని అధికారి అజ్ఞాత షరతుపై చెప్పారు, ఎందుకంటే ఈ సమస్యపై మాట్లాడటానికి అతనికి అధికారం లేదు.మద్దతుతో చర్చలు జరుగుతున్నాయి. హమాస్‌ను మనం ఓడించగలం.. వారిని మోకాళ్లపై నిలబెట్టాలి' అని బెన్ జివిర్ అన్నారు.బెన్ జివిర్ పర్యటన "యథాతథ స్థితి నుండి వైదొలిగింది" అని ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు కార్యాలయం పేర్కొంది."టెంపుల్ మౌంట్‌పై ఇజ్రాయెల్ విధానం మారలేదుబీ ఇది ఎలా ఉంది మరియు ఇది ఇలా ఉంటుంది" అని ఒక ప్రకటన తెలిపింది.అల్-అక్సా సమ్మేళనంలోకి మంగళవారం ప్రవేశం యూదుల సంతాప దినం అయిన టిషా బీఅవ్ పురాతన ఆలయాన్ని నాశనం చేసినందుకు గుర్తుగా వస్తుంది.గత నెలలో కూడా, రెచ్చగొట్టే సంజ్ఞలకు పేరుగాంచిన బెన్ జివిర్, యూదుల సందర్శనలను అనుమతించే కానీ ప్రార్థనను నిషేధించే దీర్ఘకాల నిబంధనలను ధిక్కరిస్తూ అల్-అక్సా మసీదు ప్రాంగణంలో ప్రార్థనలు చేశానని చెప్పాడు.

# జీవో 58, 59 పై అయోమయం

### దరఖాస్తుల పరిశీలన పూర్తయినా నిర్ణయం తీసుకోని ప్రభుత్వం

ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్న ఇండ్ల క్రమబద్ధీకరణకు సంబంధించి జీవో 58, 59 దరఖాస్తులపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. ఈ జీవో కింద వచ్చిన దరఖాస్తుల పరిశీలన పూర్తయినా క్రమబద్ధీకరణ విషయం పై ప్రభుత్వం నిర్ణయం ప్రకటించకపోవడంతో దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి.మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్, కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి నియోజకవర్గాల్లో జీవో 58 కింద 26,092 దరఖాస్తులు రాగా, జీవో 59కింద 15,200 కలిపి మొత్తం 41,292 దరఖాస్తులు వచ్చాయి. అయితే అప్పట్లో ఐదు నియోజకవర్గాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి దరఖాస్తుల ఆధారంగా నేరుగా ఇంటి అడ్రస్ ఆధారంగా వెళ్లి పరిశీలన చేశారు. పరిశీలన జరిపి ఇంటి ఫొటోతో పాటు ఆధారాలను అప్‌లోడ్ చేశారు.పరిశీలన పూర్తికావడంతో దరఖాస్తుదారులు తమ ఇంటికి సంబంధించి క్రమబద్ధీకరణ అవుతాయని ఆశగా ఎదురు చూశారు. అయితే అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో దరఖాస్తుదారులు నిరుత్సాహానికి గురవుతున్నారు.

**దరఖాస్తులపై నిర్ణయం ఎప్పుడు?**

జీవో 58,59 పై ప్రభుత్వ ఆదేశాల కోసం రెవెన్యూ అధికారులు వేచి చూస్తున్నారు. కాగా త్వరలోనే అక్రమ లే అవుట్ల నిర్మాణాలను క్రమబద్ధీకరించేందుకు త్వరలో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దీంతో పాటు జీవో 58, 59 దరఖాస్తులపై ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు.

# లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక సమస్య.. ముంబైకి దారి మళ్లింపు




ముంబై నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో టేకాఫ్ అయిన కొద్ది సేపటికే విమానాన్ని తిరిగి ముంబైకి దారి మళ్లించారు. అక్కడ విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు ఎయిర్ ఇండియా ప్రతినిధి తెలిపారు.ముంబై నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం సాంకేతిక లోపం కారణంగా బుధవారం ముంబైకి తిరిగి వచ్చినట్లు చెప్పారు. ఛత్రపతి శివాజీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌లో విమానం సురక్షితంగా ల్యాండ్ అయినట్లు తెలిపారు. అయినప్పటికీ ముందు జాగ్రత్త చర్యగా విమానాన్ని తనిఖీల కోసం పంపినట్లు వెల్లడించారు. 'ముంబై నుంచి లండన్ వెళ్తున్న ఎయిర్ ఇండియా విమానం %గా×%129లో సాంకేతిక సమస్య కారణంగా ముంబైకి తిరిగి వచ్చింది. ఎయిర్‌పోర్ట్‌లో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. ఊహించని ఈ అంతరాయం కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి మేము చింతిస్తున్నాము' అని ఎయిర్ ఇండియా ప్రతినిధి పేర్కొన్నారు.విమానయాన సంస్థ ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. విమాన టిక్కెట్ రద్దు చేసుకోవాలనుకునే ప్రయాణికులకు పూర్తిగా రీఫండ్ అందించనున్నట్లు వెల్లడించారు. ప్రయాణికుల భద్రత, శ్రేయస్సుకు సంస్థ ప్రాధాన్యత ఇస్తుందని ఈ సందర్భంగా సదరు అధికారి పేర్కొన్నారు.

# నాకూ కూతురుంది డాక్టర్ హత్యాచార నిరసనలో పాల్గొంటా: తృణమూల్ ఎంపీ



తనకూ కూతురు ఉందని, అందుకే డాక్టర్ హత్యాచార నిరసనలో తాను పాల్గొంటానని పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఎంపీ సుఖేందు శేఖర్ రే తెలిపారు. మహిళలపై క్రూరత్వాన్ని ఇకనైనా ముగించాలని అన్నారు. ఏం జరిగినా సరే కలిసికట్టుగా ప్రతిఘటి ద్దామని పిలుపునిచ్చారు. కోల్‌కతా లోని ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ అండ్ హాస్పిటల్‌లోశుక్రవారం నైట్ డ్యూటీలో ఉన్న 31 ఏళ్ల మహిళా డాక్టర్‌పై అత్యాచారానికి పాల్పడటంతో పాటు హత్య చేయడంపై నిరసనలు వెల్లువెత్తాయి. 'స్వాతంత్ర్యం వచ్చిన అర్ధరాత్రి వేళ మహిళా స్వాతంత్ర్యం కోసం' పేరుతో బుధవారం అర్ధరాత్రి 11.55 గంటలకు భారీ నిరసన ర్యాలీకి బెంగాల్, కోల్‌కతా మహిళా సంఘాలు పిలుపునిచ్చాయి.కాగా, సొంత పార్టీ అధికారంలో ఉన్న ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేపడుతున్న ఈ నిరసన ర్యాలీలో తాను కూడా పాల్గొంటున్నట్లు టీఎంసీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యుడు సుఖేందు శేఖర్ రే తెలిపారు. బెంగాల్‌లోని లక్షలాది కుటుంబాల్లో మాదిరిగా తనకు కుమార్తె, మనుమరాలు ఉన్నారని చెప్పారు. తాను తీసుకున్న ఈ నిర్ణయంతో పార్టీకి ఎలాంటి సంబంధం లేదన్నారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.మరోవైపు ప్రభుత్వ వ్యతిరేక నిరసనలో పాల్గొంటే సుఖేందు శేఖర్ రేను తృణమూల్ కాంగ్రెస్ నుంచి తొలగించే అవకాశం ఉందన్న ఒక యూజర్ ప్రశ్నకు ఆయన స్పందించారు. 'నా భవిష్యత్తు గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. స్వాతంత్ర్య సమరయోధుడి రక్తం నా సిరల్లో ప్రవహిస్తోంది' అని పేర్కొన్నారు.

# బీజేపీకి కోల్‌కతా ఘటనపై మాట్లాడే నైతిక హక్కు లేదు : కాంగ్రెస్




కోల్‌కతాలోని ఆర్‌జీ కార్ మెడికల్ కాలేజీ ట్రైనీ డాక్టర్‌పై హత్యాచారం కేసు దేశ వ్యాప్తంగా పెనుదుమారం రేపుతున్నది. ఈ కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి సీబీఐకి బదిలీ చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఘటన జరిగి ఐదు రోజులు అయినప్పటికీ, దర్యాప్తులో ఎలాంటి పురోగతి లేదని పేర్కొన్నది. కేసు డైరీని సాయంత్రంలోగా, ఇతర డాక్యుమెంట్లను బుధవారం ఉదయం 10 గంటల్లోగా సీబీఐకి అప్పగించాలని ఆదేశించింది.ఈ ఉదంతంపై కాంగ్రెస్ నేత పవన్ ఖేరా స్పందించారు. నిర్భయ ఘటన అనంతరం కఠిన చట్టాలు తీసుకురావడంతో పరిస్థితి మెరుగుపడుతుందని అనిపించినా, కథువా, ఉన్నావ్, హథ్రాస్, లలిత్ పూర్ వంటి ఘటనలు దిగ్భ్రాంతి కలిగించాయని, దేశవ్యాప్తంగా ఇలాంటి ఘటనలు వెలుగుచూడటం విచారకరమని అన్నారు. కోల్‌కతా ఘటన దారుణ ఉదంతమని ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్లు ప్రజలను ఆరోగ్యంగా ఉండేలా శ్రమిస్తుంటే మనం వారి భద్రతను కాపాడలేకపోతున్నామని వ్యాఖ్యానించారు.రాజకీయ పార్టీలన్నీ ఈ విషయానికి ప్రాధాన్యత ఇవ్వాలని, కఠిన చట్టాలున్నా ఇలాంటి నేరాలు సమాజంలో ఎందుకు పెరుగుతున్నాయనేది చర్చించాలని సూచించారు. కోల్‌కతా ఘటనపై మాట్లాడే నైతిక అర్హత బీజేపీకి లేదని, కథువ, ఉన్నావ్, హథ్రాస్‌లో రేపిస్టులకు మద్దతుగా నిలిచిన వీరికి ఈ కేసులో నోరు మెదిపే నైతిక హక్కు లేదని అన్నారు. మీరేం చేశారో తెలుసుకుని ఆపై మాట్లాడాలని బీజేపీ నేతలకు పవన్ ఖేరా హితవు పలికారు.



# శ్రీరామరాజ్యం తర్వాత చిరు-అనిల్ మూవీ కోసం..!



మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. మెగాస్టార్ చిరంజీవి, అనిల్ రావిపూడి కాంబోలో రూపొందుతున్న సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. 2026 సంక్రాంతికి ఈ సినిమా రావడం కన్ఫర్మ్. ఇప్పటికే షూటింగ్ చకచక జరుగుతోంది. ఈ సినిమాలో హీరోయిన్‌గా లేడీ సూపర్ స్టార్ నయనతార నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం సినిమా షూటింగ్‌లో చిరంజీవితో పాటు నయనతార కూడా పాల్గొంటుంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లోని ముస్సోరీలోని అందమైన లోకేషన్స్ లో చిరంజీవి, నయనతార కాంబో సీన్స్ షూటింగ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. అక్కడ దాదాపు వారం రోజుల పాటు చిత్రీకరణ జరుపుతారు. ఆ తర్వాత తిరిగి హైదరాబాద్ చేరుకుని ఒక చిన్న షెడ్యూల్‌ను ప్లాన్ చేస్తున్నారు. ఒక వైపు షూటింగ్ చేస్తూనే మరో వైపు ప్రమోషన్ కోసం కొన్ని షార్ట్ వీడియోలు, స్కిట్స్ వంటివి దర్శకుడు అనిల్ రావిపూడి షూట్ చేస్తూ ఉన్నాడు. వాటిని విడుదల సమయంలో వదలడం అనిల్ రావిపూడికి అలవాటు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు అలా చేయడం వల్లే మంచి రీచ్ దక్కింది. సినిమా బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్‌గా నిలిచిన విషయం తెల్సిందే. సంక్రాంతికి వస్తున్నాం సినిమాకు ఏమాత్రం తగ్గకుండా కంటెంట్ పరంగా, పబ్లిసిటీ పరంగా అనిల్ రావిపూడి చాలా అగ్రెసివ్‌గా వ్యవహరించే అవకాశాలు ఉన్నాయి. చిరంజీవిని ప్రమోషన్స్ కోసం ఫుల్‌గా వాడే అవకాశాలు ఉన్నాయి. అయితే నయనతార ఈ సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయ్యేనా అనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. నయనతార తన సొంత బ్యానర్‌లో రూపొందిన తన సినిమాలకు సైతం ప్రమోషన్స్‌కి హాజరు కాదు. అప్పట్లో బాలకృష్ణ హీరోగా నటించిన శ్రీరామ రాజ్యం సినిమా ప్రమోషన్స్‌కి నయనతార హాజరు అయింది. ఆడియో విడుదల కార్యక్రమం, 50 రోజుల వేడుక తో పాటు పలు కార్యక్రమాల్లో నయనతార పాల్గొన్న విషయం తెల్సిందే. ఆ తర్వాత ఒకటి రెండు సినిమాల ప్రమోషన్స్ లో అలా మీడియా ముందుకు వచ్చింది కానీ పూర్తి స్థాయిలో ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు కాలేదు. కేవలం టాలీవుడ్ సినిమాల ప్రమోషన్స్‌కు మాత్రమే కాకుండా కోలీవుడ్ సినిమాల ప్రమోషన్స్ కి కూడా నయనతార హాజరు కావడం అరుదుగా జరుగుతుంది. ఇప్పుడు మెగా మూవీ ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యేందుకు నయనతార ఓకే చెప్పిందట. దర్శకుడు అనిల్ రావిపూడి మొదట కథ చెప్పే సమయంలోనే మొత్తం విషయాలను క్లీయర్‌గా చెప్పాడట. సినిమా ప్రమోషన్ కార్యక్రమాల గురించి ఆయన వివరించాడు. అందుకు తగ్గట్లుగానే పారితోషికం అధికంగా ఇచ్చే విధంగా ఒప్పందం చేసుకున్నట్లు సమాచారం అందుతోంది. సాధారణ పారితోషికం కంటే ఎక్కువ ఇచ్చేందుకు మేకర్స్ ఓకే చెప్పడంతో నయనతార ప్రమోషన్స్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని సమాచారం అందుతోంది. సినిమా విడుదల సమయంలో కనీసం వారం రోజుల పాటు హైదరాబాద్‌లో ఉండి నయనతార సినిమా ప్రమోషన్ కార్యక్రమాలకు హాజరు అయ్యే అవకాశాలు ఉన్నాయని సమాచారం అందుతోంది. నయనతార సినిమా ప్రమోషన్స్‌కి హాజరు అయితే కచ్చితంగా మంచి ఫలితం దక్కవచ్చు.

# విశ్వంభర అక్కడ ఆగిందా?




అయితే విశ్వంభర రిలీజ్ లేటవడానికి కారణం ఏంటా అనుకుంటున్న టైమ్ లో ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో ఓ వార్త వినిపిస్తోంది. భోళా శంకర్ తర్వాత చిరంజీవి చాలా గ్యాప్ తీసుకుని యంగ్ డైరెక్టర్ వశిష్ట దర్శకత్వంలో చేసిన సినిమా విశ్వంభర. యువి క్రియేషన్స్ భారీ బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఈ సినిమా షూటింగ్ ను పూర్తి చేసుకుని చిరంజీవి తన నెక్స్ట్ మూవీని కూడా మొదలుపెట్టాడు. కానీ ఇంకా విశ్వంభర రిలీజ్ ఎప్పుడనేది మాత్రం క్లారిటీ లేదు. దీంతో ఈ విషయంలో ఫ్యాన్స్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి విశ్వంభర సినిమా ఈ ఏడాది సంక్రాంతికే రావాల్సింది కానీ ఆ టైమ్ లో గేమ్ ఛేంజర్ వస్తుండటంతో చిరూ తన సినిమాను వాయిదా వేసుకున్నాడు. దానికి తోడు వీఎఫ్ఎక్స్ వర్క్స్ కూడా పెండింగ్ ఉండటంతో విశ్వంభర సినిమా పోస్ట్‌పోన్ అయింది. మొన్నామధ్య రిలీజైన విశ్వంభర టీజర్ లోని వీఎఫ్ఎక్స్ కు భారీ ట్రోలింగ్ జరగడంతో ఇప్పుడు ఆ బాధ్యతల్ని వేరే టీమ్ కు అప్పగించి చాలా జాగ్రత్తగా చేయిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే విశ్వంభర రిలీజ్ లేటవడానికి కారణం ఏంటా అనుకుంటున్న టైమ్ లో ఫిల్మ్ నగర్ సర్కిల్స్ లో ఓ వార్త వినిపిస్తోంది. విశ్వంభర సినిమా ఐటెమ్ సాంగ్ దగ్గర ఆగిపోయిందని, ఆ సాంగ్ ను ఏ హీరోయిన్ తో చేయాలా అని చిత్ర యూనిట్ సందిగ్ధంలో ఉందని సమాచారం. యంగ్ హీరోయిన్లను తీసుకుంటే లేని పోని ట్రోలింగ్ తలనొప్పి. ఇక మిగిలింది తమన్నా, పూజా హెగ్డే. తమన్నా ఇప్పటికే చాలా ఐటెం సాంగ్స్ చేసి ఉండటంతో తమన్నా అయితే రొటీన్ అయిపోతుందని పూజా హెగ్డేను తీసుకోవాలా అనే ఆలోచనలో చిత్ర యూనిట్ ఉందట. మొత్తానికి ఐటెం సాంగ్ విషయంలో ఏ నిర్ణయం తీసుకోలేక విశ్వంభర టీమ్ గత కొన్నాళ్లుగా డిస్కషన్స్ చేస్తుందట. అయితే సీజీ వర్క్స్ అన్నీ పూర్తయ్యి, చేతికి వస్తే కానీ విశ్వంభర రిలీజ్ డేట్ గురించి ఓ క్లారిటీ రాలేదు. జూన్ ఫస్ట్ వీక్ లోనే సీజీ వర్క్ పూర్తి అవాల్సింది కానీ ఇంకా అది పూర్తవలేదు. సీజీ పూర్తైపోయి కాపీ వస్తే ఆగస్ట్ నెలాఖరులో లేదా సెప్టెంబర్ ఫస్ట్ వీక్ లో రిలీజ్ చేయాలని మేకర్స్ ప్రయత్నిస్తున్నారు. ఇక సినిమా హక్కుల విషయానికొస్తే ఆల్రెడీ విశ్వంభర డిజిటల్ రైట్స్ ను అమెజాన్‌కు, శాటిలైట్ రైట్స్ ను జీకి అమ్మేసినట్టు తెలుస్తోంది. త్రిష హీరోయిన్ గా నటిస్తున్న ఈ సినిమాకు కీరవాణి సంగీతం అందిస్తున్నారు.

# సోదరి మన్నారాకు కష్టం..ఓదార్చిన ప్రియాంక చోప్రా




ప్రియాంక చోప్రా - మన్నారా చోప్రా వరుసకు కజిన్స్ అనే విషయం తెలిసిందే. మన్నారా టాలీవుడ్ లో కథానాయికగా కొనసాగుతోంది. అయితే తన ఎదుగుదలకు ప్రియాంక చోప్రా నుంచి సహకారాన్ని మన్నారా ఆశించదు. ఇక మన్నారా తన సోదరితో సత్సంబంధాలను కలిగి ఉంది. ఇటీవలే మన్నారా తన తండ్రి, ప్రముఖ లాయర్ రామన్ రాయ్ ని కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈరోజు ప్రియాంక చోప్రా, ఆమె సోదరుడు సిద్ధార్థ్ చోప్రా తమ పిన తండ్రి అయిన రామన్ రాయ్ హండా మృతికి సంతాపం తెలిపారు. తమ ఇన్‌స్టాలో సందేశాన్ని షేర్ చేసారు. ఫుఫాజీ (మామ)కి నివాళులు అర్పించారు. మీరు ఎప్పటికీ మా హృదయాల్లో ఉంటారని ప్రియాంక చోప్రా వ్యాఖ్యానించారు. ప్రశాంతంగా విశ్రాంతి తీసుకోండి, రామన్ అంకుల్ (ఫుఫాజీ).. ఓం శాంతి అని రాసారు. మన్నారా తండ్రి, న్యాయవాది రామన్ రాయ్ హండా(71) సోమవారం ముంబైలో మరణించారు. తన తండ్రి మరణం గురించి మన్నారా సోషల్ మీడియాల ద్వారా తెలియజేసింది. జూన్ 18న మధ్యాహ్నం 1 గంటలకు ముంబైలోని అంధేరీ వెస్ట్‌లోని అంబోలిలోని శ్మశానవాటిక మైదానంలో అంత్యక్రియలు జరగనున్నాయి. రామన్ రాయ్ హండా ఢిల్లీ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు. ఆయనకు భార్య కామిని, కుమార్తెలు మన్నారా, మితాలి ఉన్నారు. రామన్ కొన్ని రోజులుగా అనారోగ్యానికి చికిత్స పొందుతున్నారు. జిద్ సినిమాతో మన్నారా బాలీవుడ్‌లో అడుగుపెట్టింది. అటుపై దక్షిణ భారత చిత్ర పరిశ్రమలోకి అడుగుపెట్టింది. తెలుగులో పలు చిత్రాల్లో నటించింది. సల్మాన్ ఖాన్ రియాలిటీ షో %-%బిగ్ బాస్ 17%-%, లాఫ్టర్ చెఫ్స్ - అన్‌లిమిటెడ్ ఎంటర్‌టైన్‌మెంట్ సీజన్ 2 లలో కూడా కనిపించింది.




# మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిన భీమ్స్

భోళా శంకర్ నిరాశపరచడంతో ఆలోచనలో పడిన మెగాస్టార్ ఇకపై యంగ్ టాలెంటెడ్ డైరెక్టర్లతో వర్క్ చేయాలని డిసైడ్ కావడం తెలిసిందే. ఇందులో భాగంగానే యంగ్ డైరెక్టర్ మల్లిడి వశిష్టతో భారీ సోషియో ఫాంటసీ మూవీ 'విశ్వంభర'కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. షూటింగ్ ఆల్ మోస్ట్ కంప్లీట్ అయింది. కానీ ఒక్క పాట మాత్రం బ్యాలెన్స్‌గా ఉంది.

అదే స్పెషల్ నంబర్. ఈ స్పెషల్ సాంగ్‌లో చిరుతో పోటా పోటీగా డ్యాన్స్ చేసి గ్లామర్ మెరుపులు మెరిపించే హీరోయిన్ కోసం దర్శకుడు ఇప్పుడు అన్వేషణలో పడ్డాడు. వీఎఫ్ ఎక్స్ వర్క్ కారణంగా రిలీజ్ డేట్ వాయిదాపడుతూ వస్తోంది. అంతే కాకుండా చిరుపై చేయాలనుకున్న స్పెషల్ సాంగ్ కూడా పూర్తి కాలేదు. దీంతో దర్శకుడు వశిష్టతో పాటు డైరెక్షన్ టీమ్, మేకర్స్ కంగారు పడుతున్నారట. ఈ పరిస్థితి ఇలా ఉంటే ఈ సినిమా కోసం చిరుపై చేయాలనుకున్న స్పెషల్ నంబర్‌కు సంబంధించిన ట్యూన్స్ ఇంత వరకు ఫైనల్ కాలేదని ఇన్ సైడ్ టాక్. ఈ మూవీకి ఆస్కార్ అవార్డ్ విన్నర్ కీరవాణి సంగీతం అందిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఈ సాంగ్ కోసం ఇప్పటికే కీరవాణి కొన్ని స్పెషల్ ట్యూన్స్ రెడీ చేసి వినిపించారట కానీ అవేవీ అంతగా నచ్చలేదని, మరింత కొత్తగా, యూత్‌లో జోష్‌ని నింపే విధంగా ఉండాలని టీమ్ భావించి ఆ బాధ్యతల్ని యంగ్ మ్యూజిక్ డైరెక్టర్ భీమ్స్‌కు అందించినట్టుగా వార్తలు వినిపిస్తున్నాయి. 'బలగం' నుంచి భీమ్స్ పేరు ఇండస్ట్రీలో రీసౌండ్ ఇస్తోంది. అంతే కాకుండా ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం'తో మరో బ్లాక్ బస్టర్‌ని తన ఖాతాలో వేసుకున్నాడు. అంతే కాకుండా దీని తరువాత మెగాస్టార్‌తో అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఫ్యామిలీ డ్రామాకు కూడా భీమ్స్ మ్యూజిక్ డైరెక్టర్‌గా వర్క్ చేస్తున్న విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌తో చిరుకు మ్యూజిక్ చేసే బంపర్ ఆఫర్‌ని సొంతం చేసుకున్న భీమ్స్ తాజాగా మరో సారి 'విశ్వంభర'లోని స్పెషల్ సాంగ్‌కు సంగీతం అందించే ఛాన్స్‌ని కొట్టేశాడని తెలుస్తోంది. కీరవాణి ప్రస్తుతం 'హరి హర వీరమల్లు' రీరికార్డింగ్‌లో బిజీగా ఉండటం వల్ల 'విశ్వంభర' స్పెషల్ సాంగ్ బాధ్యతల్ని టీమ్ భీమ్స్‌కు అప్పగించిందట. అంతే కాకుండా చిరు, అనిల్ రావిపూడి ప్రాజెక్ట్‌కు భీమ్స్ అందించిన పాటలు నచ్చి అవకాశం ఇచ్చారని మరో వాదన వినిపిస్తోంది. ఇది ఎంత వరకు నిజమన్నది తెలియాలంటే టీమ్ స్వయంగా ప్రకటించే వరకు వేచి చూడాల్సిందే.

# సంయుక్త ప్లానింగ్ మామూలుగా లేదుగా



సంయుక్తమీనన్..కేరళ పాలక్కాడ్‌కు చెందిన ఈ మలయాళీ సోయగం గత కొంత కాలంగా తెలుగులో వరుస క్రేజీ ప్రాజెక్టులలో నటిస్తూ గోల్డెన్ లెగ్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకుంది. వరుస ఫ్లాపుల్లో ఉన్న హీరోలకు హిట్‌లని అందిస్తూ ఇండస్ట్రీలో లక్కీ హీరోయిన్‌గా మారిన సంయుక్త మీనన్ ఇప్పుడు తెలుగు, తమిళం, మలయాళం, హిందీ అని తేడా లేకుండా అన్నీ భాషల్లీ చుట్టేస్తూ క్రేజీ ప్రాజెక్టలని సొంతం చేసుకుంటోంది. పవన్, రానాల సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చి సంయుక్త అదే ఊపులో క్రేజీ స్టార్లతో కలిసి నటిస్తూ వరుస విజయాల్ని తన ఖాతాలో వేసుకుంటూ ఇండస్ట్రీ వర్గాల దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రస్తుతం తెలుగులో నిఖిల్ హీరోగా రామ్ చరణ్ తన స్నేహితుడితో కలిసి నిర్మిస్తున్న పాన్ ఇండియా మూవీ ,స్వయంభు,తో పాటు నందమూరి నటసింహం బాలకృష్ణ నటిస్తున్న భారీ ఎమోషనల్ యాక్షన్ డ్రామా ,అఖండ2,లోనూ నటిస్తోంది. బోయపాటి శ్రీను డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమా ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉంది. ఇదిలా ఉంటే తాజాగా మరో పాన్ ఇండియా మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చేసింది. అదే పూరి జగన్నాథ్ ఫిల్మ్. ఈ ప్రాజెక్ట్‌తో సంయుక్త ఖాతాలో మొత్తం ఏడు సినిమాలు వచ్చి చేరాయి. ప్రస్తుతం తను బ్యాక్ టు బ్యాక్ 7 క్రేజీ ప్రాజెక్ట్సలలో నటిస్తూ బిజీగా ఉంది. ఇదే ఏడాది కాజోల్‌తో నటిస్తున్న ఉమెన్ సెంట్రిక్ ఫిల్మ్ ,మహారాగ్ని:క్వీన్ ఆఫ్ క్వీన్స్,తో బాలీవుడ్ బాటపడుతోంది. ఇక తెలుగులో శర్వానంద్ హీరోగా రూపొందుతున్న ,నారీ నారీ నడుమ మురారీ,లోనూ నటిస్తోంది. సంయుక్త నటిస్తున్న మరో తెలుగు సినిమా ,హైందవ,.బెల్లంకొండ శ్రీనివాస్ హీరోగా నటిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన టీజర్ సినిమాపై అంచనాల్ని పెంచేసింది. ఈ మూవీని తెలుగుతో పాటు తమిళ, మలయాళ, కన్నడ, హిందీ భాషల్లో రిలీజ్ చేయనున్నారు. మలయాళంలో మోహన్‌లాల్‌తో ,రామ్,లోనూ నటిస్తోంది సంయుక్త. దీని షూటింగ్ ఆగిపోయింది. తిరిగి త్వరలో ప్రారంభం కానుంది. ఇక వీటితో పాటు ఇదే ఏడాది లోకేష్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్స్‌లోకి అడుగుపెడుతోంది. రాఘవలారెన్స్ హీరోగా భాగ్యరాజ్ కన్నన్‌తో లోకేష్ కనగరాజ్ ,బెంజ్, మూవీని నిర్మిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో లారెన్స్‌కు జోడీగా సంయుక్త నటిస్తోంది. ఇలా వరుసగా 7 క్రేజీ ప్రాజెక్టలతో ఈ ఏడాది సంయుక్త డైరీ ఫుల్ కావడంతో ఆమె ప్లానింగ్ మామూలుగా లేదుగా అని ఫ్యాన్స్ షాక్ అవుతున్నారు.

# జంగిల్‌లో చిక్కుకున్న 20 మంది స్టార్లు!



బాలీవుడ్ లో హౌస్ ఫుల్ 5 తరవాత మరో భారీ ఫ్రాంఛైజీ చిత్రం వెల్ కం టు ది జంగిల్ (వెల్ కమ్ 3) గురించి ఆసక్తికర చర్చ సాగుతోంది. అహ్మద్ ఖాన్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ సినిమాలో అక్షయ్ కుమార్, పరేష్ రావల్, సునీల్ శెట్టి, దిశా పటాని, జాక్వెలిన్ ఫెర్నాండెజ్, రవీనా టాండన్, లారా దత్తా తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ భారీ చిత్రానికి ఫిరోజ్ నదియాద్‌వాలా సమర్పకుడు. అయితే ఈ సినిమా చిత్రీకరణ నత్తనడకన సాగడంతో అభిమానులు చాలా కాలంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉంది. ఇటీవల రెండు మూడు షెడ్యూళ్లను రద్దు చేయడంతో అసలు ఈ సినిమా పూర్తవుతుందా లేదా? అనే సందిగ్ధత నెలకొంది. బాలీవుడ్ మీడియా కథనం ప్రకారం.. ఈ ప్రాజెక్ట్ ఊహించని విధంగా ఆర్థిక ఇబ్బందుల్లో పడిందని తెలుస్తోంది. పెద్ద స్టార్ల కాల్షీట్ల సర్దుబాటు కష్టంగా మారింది. చెల్లింపులు సరిగా లేవు. ఫలితంగా షూటింగ్ రద్దు చేయాల్సి వచ్చింది. ఇప్పటివరకు మూడు షెడ్యూల్‌లు రద్దు చేసారని, దీనితో నటీనటులు ప్రాజెక్ట్ విషయంలో ఏం జరుగుతోందో అర్థం కాని గందరగోళం ఉన్నారని చెబుతున్నారు. 60 శాతం షూటింగ్ పూర్తయిందని, ఇంకా 40 శాతం పూర్తి చేయాల్సి ఉందని సమాచారం. పెండింగ్‌లో ఉన్న షూటింగ్ గురించి స్పష్టత లేదని కథనాలొస్తున్నాయి. మరింత లోతుగా వివరాల్లోకి వెళితే, నటీనటులు, టెక్నీషియన్లకు బకాయిలు చెల్లించకపోవడంతో ఇది మధ్యలో ఆగిపోయింది. 15 మందికి పైగా అగ్ర తారలు ఇందులో నటిస్తున్నారు. కాంబినేషన్ డేట్లను పొందడం చాలా పెద్ద శ్రమతో కూడుకున్నది. ప్రారంభంలో ప్రతి నటుడు ఉత్సాహంగా ఉన్నారు. కానీ షూట్ రద్దు చేయడం కారణంగా ఇతర షెడ్యూళ్లను మ్యానేజ్ చేయడం సమస్యగా మారింది. నటీనటుల తేదీలను వేరొక సినిమాకి ఇచ్చి ఉంటే వాటిని సర్దుబాటు చేయాల్సి ఉంటుంది. అక్షయ్ కుమార్ సహా ఇతర స్టార్ల డేట్లను సర్దుబాటు చేయాల్సి ఉంటుందని కూడా గుసగుసలు వినిపిస్తున్నాయి. అహ్మద్ ఖాన్-నదియాద్ వాలా ద్వయం దీనికి పరిష్కారం కనుగొని, ఆర్థిక ఇబ్బందుల నుంచి బయటపడి సవ్యంగా పూర్తి చేయాల్సి ఉంటుంది.

%Editor, Printed, Published and Owned by RACHAKONDACHANDRASEKHAR RAO%, »»%HNO-14-15/3, INDIRA GANDHI NAGAR, VELDURTHI, VELDURTHI MANDAL, KURNOOL DIST, ANDHRAPRADESH..RNI APTEL/2023/88231 Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A. BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP . E-mail: yuvatharamtelugudaily@gmail.com, Cell: +9199899 24749.